THE ANDHRA PATRIKA MADRAS.

సింహళ భారతీయుల పౌరహక్కుల చట్టసవరణ బిల్లు ఆమోదం

—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

318384

రాష్ట్రంలో మరికొన్ని పురపాలక సంఘాలకు అధ్యక్షుల ఎన్నిక

—2 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 223 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO. శనివారం 15-11-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

కాశ్మీర్ రాజ్యాధిపతిగా యువరాజ కరణసింగ్ ఏకగ్రీవ ఎన్నిక

కొరియా యుద్ధవిరమణ చర్చలలో ప్రతిష్టంభన పరిష్కారమయే సూచన

అమెరికా చేస్తున్న సాంకేతిక సహాయం

న్యూ యార్కు, నవంబరు 13 ఇండియా అమెరికాల పరస్పర సహకారం వాణిజ్యాభివృద్ధిద్వారా వ్యక్తం కావాలనీ, ఇండియా ప్రస్తుతం అమెరికానుండి ఆర్థిక సాంకేతిక సహాయాన్ని స్వీకరిస్తున్నదంటే అతి త్వరలో స్వయంపోషకత్వాన్ని పెంచడానికేగాని అన్యథా దానిని స్వీకరించ కూడదనీ, అమెరికాలోని భారతీయరాయబారి శ్రీ జి ఎల్ మెహతా ఈ వేళ యిక్కడ ప్రకటించారు. పంచవర్ష ప్రణాళికద్వారా ఇండియా అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తోంది ఇండియా అమెరికాల ఆర్థికవ్యవస్థల ఒకదానిమీద ఒకటి ఆధారపడి వున్నాయనీ, భారతదేశంలో ఎంతమేరకు పరిశ్రమలు అభివృద్ధిఅయితే, అంతమేరకు ఉభయ దేశాలమధ్య వాణిజ్య వ్యాపారాలు కూడా అభివృద్ధి కాగలవనీ ఆయన అన్నారు

భారత ప్రతినిధివర్గ కృషి పట్ల అందరి సుముఖభావం

న్యూయార్కు, నవంబరు 13 కొరియా యుద్ధ విరమణ సమాలోచనల విషయమై ఏర్పడిన ప్రతిష్టంభనం కొంత ఒత్తిగిల్లి, పరిష్కారమార్గం వైపుకు కొంతకొంతగా మొగ్గుతున్న సూచనలు ఇప్పుడు తెరవెనుక వివిధరాజ్యాల ప్రతినిధులమధ్య జరుగుతున్న సమాలోచనలను గూర్చినవారి కందరికీ వ్యక్తం అవుతున్నవి

అనేక మంది అనేక మార్గాలను సూచించడం, ప్రపంచించడం జరుగుతున్నదిగానీ, ఎక్కువ మందికి నచ్చినట్టిది, ఎక్కువ మంది మనస్సులను ఆకర్షిస్తున్నట్టిది, భారతీయ ప్రతినిధి వర్గం సూచిస్తున్న మార్గమేనని గూడా తెలియవస్తున్నది ఈ మార్గాన్ని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి రిచ్చర్డ్ కేసీ గూడా సమర్థిస్తున్నారు

ఈ విధంగా వివిధ రాజ్యాల ప్రతినిధులు సూచిస్తున్న పరిష్కార మార్గాలు ఒక పుంతలోపడి, త్వరలో ఈ కొరియా సమస్య విషయమై ఒకానొక కొత్త పథకంతీయారు కాగలదని, కొత్త మార్గాలు అనుసరణీయులు కాగలవని విషయం తెలిసినవారు అంటున్నారు

ఇక ఇండియన్ ప్రతినిధి వర్గం సూచిస్తున్న పరిష్కార మార్గం ఈ విధంగా వున్నట్లు తెలుస్తున్నది యుద్ధ ఖైదీల నందరిని కొరియా తీరంలోవున్న ఒక దీవిలో, లేక కొన్ని దీవులలో చేర్చి, అప్పటవారిని వదిలిపెట్టి, అప్పగింతలకు ఒప్పుకు నేది, లేక ఒప్పుకోనిది తేల్చుకోమని వారికి ఆ స్వాతంత్ర్యాన్ని ఇచ్చివేయాలి ఇక ఇందులో పరిశీలన అని, పరీక్ష అని ఇవ్వేమీ అక్కరలేదు

ఈ విధంగా భారత ప్రతినిధివర్గం పథకం కొన్ని విషయాలలో ఇజ్రాయల్ పథకం మాదిరిగా వున్నట్లు పరిశీలకులు అంటున్నారు యుద్ధ ఖైదీలను అప్పగింతలకు ముందు బలవంతపు నిర్బంధాలకు గురిచేయరాదని ఇజ్రాయల్ పథకం పేర్కొంటున్నది

ఇప్పుడు భారతీయ ప్రతినిధివర్గం పథకంలో వున్న "ద్వీపం సంగతి" తమకు కొత్త సంగతి అని, అయినా, కొరియా సమస్య పరిష్కారానికి దారి తీసే, ఎట్టి మార్గాలను గూర్చి అయిన తాము మనః పూర్వకంగా పరిశీలించగలమని అమెరికా ప్రతినిధివర్గం తాలూకువారు అంటున్నారు

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి

(2 వ పేజి చూడుడు)

పెట్రోల్ తగదా పైపర్షియా కొత్తరాజీ ప్రతిపాదన

ఉక్కుపరిశ్రమ విషయంలో బ్రిటన్ ఇచ్చిన పద్ధతిలో పరిహారం ఇవ్వడానికి సుముఖత

ఐక్యరాజ్య కార్యాలయం, నవంబరు 13 పెట్రోలు కంపెనీ పరిష్కారానికి పర్షియా ఒక కొత్త రాజీ ప్రతిపాదన చేసింది పర్షియా ప్రతినిధి డా॥ అలీఅర్దలాన్ నిన్న నిక్కడ సమితి ఆర్థిక కమిటీలో ఉపన్యసిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వం ఉక్కుపరిశ్రమ పరిశ్రమలను జాతీయం చేసినప్పుడు, స్వంతదార్లకు ఏ లెక్కను పరిహారం ఇచ్చిందో, అదే లెక్కను తామున్నూ ఆంగ్లో ఇరానియన్ ఆయిల్ కంపెనీకి పరిహారం ఇవ్వడానికి సిద్ధంగావున్నామని సూచించారు

బ్రిటన్‌పట్ల తమకుగల సుహృద్భావానికి నిదర్శనంగా పెర్షియా ఈ ప్రతిపాదన చేస్తోందని ఆయన అన్నారు.

పెర్షియా కొత్త ప్రతిపాదన బ్రిటన్ పట్ల అంగీకారయోగ్యం అయిందీ కానిదీ వారం రోజుల్లో తాము తెలియజేస్తామని బ్రిటిష్ ప్రతినిధి సర్ క్లిఫర్డ్ వార్టన్ జవాబిచ్చాడు.

పెర్షియా కొత్త ప్రతిపాదన గురించి భద్రతా మండలిలోని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి వద్దనుంచి అధికారరీత్యా యింకా తమకు ఎట్టి సందేశంగాని అందలేదనీ, అదలా వుంచి ఆ పరిహారాన్ని గురించి పెర్షియాయే ప్రతిపాదనచేసిన, ఆ ప్రతిపాదనను ఒక తటస్థ విచారణ సంఘానికి దాఖలుచేసి, ముందు దాని యుక్తాయుక్తతలను గురించి వారిచే పరిశీలన జరిపించవలసి వుంటుందనీ, బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడు ఈ వేళ వ్యాఖ్యానించాడు

పెర్షియా పెట్రోల్ పరిశ్రమ నిర్వహణాధికారి డా॥ హుస్సేన్ మక్కీ ఈ వేళ పారిస్‌లో ప్రతికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, పెర్షియా ప్రజలు తమ స్వదేశ వ్యవహారాలలో బ్రిటిష్ వారి సేకాదు అమెరికన్ల సేకాదు,రష్యన్ల సేకాదువిదేశీయులెవ్వరినీ జోక్యం కల్పించుకోనివ్వరుఅని స్పష్టంచేశారు

ప్రస్తుతం విదేశీ సాంకేతిక నిపుణులను పిలిపించాలనే ఉద్దేశ్యం తమకు లేదనీ ఉత్తరోత్తర పెట్రోలు ఉత్పత్తిని యింకా వృద్ధిచేయవలసి వచ్చినప్పుడు, విదేశీ సాంకేతిక నిపుణులను ఆయాప్రభుత్వాల ద్వారాగా గాక, వ్యక్తిగతంగా పిలిపించి నియమించుకోవడం అవుతుందనీ తెలియజేశారు పెర్షియా పెట్రోలు యంత్రశాలలు ఇప్పుడు బ్రిటిష్‌వారి హయాంలో కన్న జాగ్రత్తగా రక్షించబడుతున్నాయనీ ప్రస్తుతం స్వదేశీయుల అవసరాలకు సరిపడేంత పెట్రోలు అనాగుమూరు 10లక్షలటన్నుల పెట్రోలు ఈ యంత్రశాలలలో ఉత్పత్తిచేయబడు తున్నదనీ హుస్సేన్ మక్కీ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షునిఎన్నికకుడి సెంబరు 3 వరకూ నామినేషన్లు: 11 వరకూ ఉపసంహరణకు గడువు

న్యూఢిల్లీ, నవంబరు 13 డిశంబరు 22 న జరిగే కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికకు సంబంధించిన వివరాలను అఖిలభారత కాంగ్రెస్ సంఘం వారు నేడు ప్రకటించారు

డిశంబరు 3 వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు నామినేషన్‌లు వుచ్చుకుంటారు. డిశంబరు 11 వ తేదీ రాత్రిదాకా ఉపసంహరణ సావకాశాలు వున్నాయి

ఎన్నికలుఅయిన అనంతరం బాలట్ పెట్టెలు డిశంబరు 27 నాటికల్లా ఏ ఐ సి సి కార్యాలయాన్ని చేరుకుంటాయి డిశంబరు 29 వ తేదీ నాడు ఓట్లు లెక్కపెడతారు ఫలితాన్నిగూడా అనౌన్సుచేస్తారు

శ్రీ దేశ్‌ముఖ్ ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబరు 13 కామన్ వెల్త్ ప్రధానుల సభలో పాల్గొనడానికి ఆర్థికశాఖమంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ గారు ఈ 21 వ బొంబాయినుండి బయలుదేరి వెళ్లుతారని లాబీ ప్రసంగాలవల్ల తెలుస్తున్నది.

ఖోస్లా కమిటీ నివేదిక అందినదనిపబ్లిక్ వర్క్స్ మంత్రి ప్రకటన

ఐతే దాన్ని తాము చూడనేలేదట

మదరాసు, నవంబరు 14 కృష్ణా-గోదావరి నదిజలాల వినియోగంగురించి ఖోస్లాకమిటీ తాత్కాలిక నివేదిక ప్రభుత్వానికి అందిందని పబ్లిక్ వర్క్సుమంత్రి ఇన్నాళ్లకు వప్పుకున్నారు

ఖోస్లాకమిటీ నివేదిక సెప్టెంబరులోనే మదరాసుప్రభుత్వానికి పంపినట్లు పార్లమెంటులో యూనియన్ ప్లానింగ్ మంత్రి శ్రీ నందా ఇచ్చిన సమాచారముగురించి ఇవ్వాళ శ్రీరంగారెడ్డిగారిని అడిగా "ఇప్పుడు ఖోస్లా కమిటీ తాత్కాలిక నివేదిక అందిందని చెప్పగలను" అని అన్నారు అయితే అది ఎప్పుడు అందింది తెలియలేమనీ, అది ఎల్లా వుంటుందో తెలియేవరకు చూడలేదనికూడ పబ్లిక్ వర్క్సుమంత్రి అన్నారు

ఈ విషయమై ఈ దళిలో చర్చలోనికి దిగదలచలేదనికూడ వారన్నారు

కృష్ణా - గోదావరి నదిజలాల వినియోగంగురించి చర్చించుటకు ఢిల్లీలో జరుగనున్న హైదరాబాద్, మదరాసు ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంగురించి తమకేమీ తెలియదనీ, తమ కింతివరకు ఆహ్వానంలేదని పబ్లిక్ వర్క్సుమంత్రి తెలియజేశారు

శ్రీనగర్, నవంబరు 14 జమ్మూ, కాశ్మీర్ మొదటి రాజ్యాధిపతిగా యువరాజ్ కరణసింగ్ పోటీలేకుండా ఎన్నిక అయినట్లు నేడు ఎసెంబ్లీలో స్పీకరు జి ఎమ్ సాదిక్ ప్రకటించారు మిన్నుముట్టే కరతాళధ్వనులతో ఈ ప్రకటనను సభవారు స్వీకరించారు

యువరాజా కరణసింగు 1949 సం॥ జూన్ 20 తేదీనుంచి జమ్మూ కాశ్మీరు శిశువుగా వున్నారు 1950 సం॥ మార్చిలో నేపాలు మహారాజా మోహన్ సంషేరు మనమరాలు శ్రీమతి రాజ్యలక్ష్మిని వివాహం చేసుకొన్నాడు నుంచి గాయకుడు, గ్రంథపఠనములో విశేషమైన ఆసక్తికలవాడు సదరంగ ప్రియుడు ఇటీవలకాశ్మీరు విశ్వవిద్యాలయ పట్టపరీక్షకు కూర్చుని ఉన్నతి శ్రేణిలో ఉత్తీర్ణుడైనాడు ఎమ్ ఏ కు చదవదలుస్తున్నాడు. కాశ్మీరు ప్రతినిధులందరికీ ఆయన యిప్పుడు పాతవ్యవస్థ ఆఖరు ప్రతినిధి నూతన వ్యవస్థలో మొదటి పౌరుడవుతున్నందుకు షేక్ అబ్దుల్లాగారు గూడా సంతోషం వెలిబుచ్చివుండెను కరణసింగ్ రాజ్యాధిపతిగా ఎన్నిక అయిన తరువాత షేక్ అబ్దుల్లా ఎసెంబ్లీలో ఉపన్యసిస్తూ ఈ ఎన్నిక కాశ్మీరు ప్రజల పరిపక్వతకు ఫలితపరిచిందని అన్నాడు 'స్వాతంత్ర్యానికి ప్రజలు పాగిచిన పోరాటం పేటి ఎన్నికవల్ల జయప్రదంగా పరిసమాప్తమైంది అధికారాలన్నీ ప్రజల అధీనమైనవి. ప్రజలు సర్వస్వతంత్రులైనారు ఈఅధికారము ననుసరించి మొదటిసారి రాజ్యాధిపతిని ఎన్నుకొన్నారు' అని షేక్ అబ్దుల్లా అన్నారు.

మదరాసు, నవంబరు 14 ముఖ్యమంత్రి శ్రీ కె సి రాజగోపాలాచారి గారు 16 తేదీన బయలుదేరి ఆహార మంత్రుల సమావేశములో పాల్గొనే నిమిత్తం ఢిల్లీ వెడతారు

ఆఫ్‌గనిస్థాన్‌లోని భారతీయులు

విసాలిచ్చే పద్ధతిని పాకిస్థాన్ ఆపివేసింది

కాబూల్ నవంబరు 13 ఇండియా పాకిస్థానుమధ్య ప్రయాణానికి పాస్ పోర్టుపద్ధతి ప్రవేశపెట్టినది మొదలు కాబూలునందలి పాకిస్థాన్ రాయబార వర్గము భారతీయులకు విసాలివ్వడం మానేసిందిభారతిరాయబారవర్గ కార్యాలయాధి కారులకు గూడా వారు విసాలియివ్వడంలేదు కరాచీ నుంచి యింకా ఉత్తరువులు రాలేదని పాకిస్థాన్ అధికారులు అంటున్నారు

ప్రధాని నెహ్రూ 63-వ జన్మదినోత్సవం

బాలబాలికలతో కాలక్షేపం

న్యూఢిల్లీ, నవంబరు 14 ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూకు 63 ఎట్లు నిండి ఇవాళ 64 వ సంవత్సరం ప్రవేశించింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అనేకమంది బాల బాలికలు ఈ ఉదయం పండిట్ నెహ్రూ గృహ ప్రాంగణంలోని ఉద్యానవనంలో సమావేశమైనారు పండిట్ నెహ్రూ వారితో 2 గంటలసేపు వినోదంగా కాలక్షేపం చేశారు.

న్యూఢిల్లీనుంచి పర్యటనార్థం స్థలాంతరం వెళ్లనున్న అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ప్రధాన మంత్రికి తన డెప్యూటీ మిలిటరీ సెక్రటరీ ద్వారా అభినందన పురస్సరంగా ఒక పుష్పదామాన్ని పంపారు

మంత్రులు, పార్లమెంటు సభ్యులు, స్నేహితులు పండిట్ నెహ్రూను స్వయంగా సందర్శించి తమ శుభాకాంక్షలు నివేదించుకున్నారు. ఆయనను చూడవచ్చిన ప్రతి ఒక్కరు ఆయనను పుష్పమాలలతో అలంకరించారు

వివిధ విదేశాలనుంచి పండిట్ నెహ్రూకు ఈ వేళ పరంపరగా శుభాభినందనలు వచ్చాయి. విదేశాల నుంచి శుభాకాంక్షలు పంపిన వారలలో కూర్చల్ స్టాలిన్‌కు ముఖ్యంగా పేర్కొనవలసివుంది. ప్రధానమంత్రి ఈ ఉదయం పార్లమెంటులో ప్రవేశించినప్పుడు కమ్యూనిస్టులుతప్ప తక్కిన సభ్యులంతా హర్ష ధ్వానాలతో ఆయనకు స్వాగత మిచ్చారు

నెహ్రూ జన్మదిన కానుకగా పాఠశాలలనిర్మాణం

న్యూఢిల్లీ, నవంబరు 13 పండిత జవహర్‌లాల్ జన్మదినోత్సవం రేపు శిశు దినోత్సవంగా ప్రవర్తిల్లుతుంది, ఈ పేందర్భాన్ని పురస్కరించుకొని ఆయనకు ఒక ఉపదగూడా లభించింది

ఇండియాలో కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలు అన్నింటినుంచి, అచ్చటి ప్రజలు ఈ జన్మదినోత్సవ సందర్భంగా నెహ్రూకు అందజేసిన ఉపదే ఇది ఈ ప్రజలు, బాలబాలికల నిమిత్తం తామే 284 పాఠశాలలను నిర్మించగలమని నెహ్రూకు వాగ్దానాన్ని అందజేసారు అదే తమ ఉపదగ్రామస్థులు ఈ జన్మదినోత్సవం లోపల ఈ పాఠశాలలనిర్మాణ నిమిత్తంఅయ్యేఖర్చులో కనీసం కొంతమొత్తం డబ్బును ప్రాజెక్టు ఉద్యోగులవద్ద భద్రపరచి నిర్వహించుకున్నారు.

కామన్వెల్తు దేశాలకు జపాన్ మిలిటరీ స్థావరాల సమస్య

టోకియోలోని రాయబారుల చర్చల వైఫల్యం

టోకియో, నవంబరు 12 జపానులోని మిలిటరీ స్థావరాలను అమెరికన్ సైన్యాలు వినియోగించుకుంటున్న స్థితిని కూడ వినియోగించుకోనివ్వవలసిందని కామన్వెల్తు దేశాలు జపాను ప్రభుత్వాన్ని కోరివున్నాయి ఈ విషయాన్ని గురించి చర్చించడానికి ఈ వేళ యిక్కడ బ్రిటన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ల రాయబారులున్ను, జపాను విదేశాంగ మంత్రి కట్సుయో ఒక జాక్ గారున్నూ సమావేశమైనారు కాని జపానులో వుండే ఈ విదేశీ సైన్యాలమీద జపాను ప్రభుత్వానికి నిర్విఘ్నమైన లీగల్ హక్కులు వుండాలి, మిలిటరీ స్థావరాలు నిర్వహణ వ్యయంలో ఎవరు భరించవలసిన వాటా యెంతో అన్న విషయాలను గురించి కామన్వెల్తు రాజ్యాలలో ముఖ్యంగా బ్రిటన్‌కున్ను జపాను ప్రభుత్వానికిన్నీ అంగీకారం కుదరనందువల్ల నేటిసమావేశం విఫలమైంది

ప్రతినిధులు ఆయా విషయాలను గురించి చర్చించడానికి మళ్లీ యింకోసారి సమావేశం అవడానికి నిశ్చయించుకొన్నారు

నేటి సంప్రతింపుల పర్యవసానం, జపాను ప్రభుత్వం తన మిలిటరీ స్థావరాలను కామన్వెల్తు రాజ్యాలు వినియోగించుకోవడానికి నిరాకరించినట్టయింది

కొండజాతి నాయకుని బర్తరఫు

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ చర్య

దర్బాన్, నవంబరు 13 అమఖోల్ కొండజాతి అధిపతి అయిన ఆల్బర్ట్ జాన్ లుథిలీ ఆఫ్రికా జాతీయ కాంగ్రెసుకు వాయకత్వం వహించి సత్యాగ్రహోద్యమంలోపాల్గొనాలనుకొంటున్నాడనే కారణంచేత, దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం ఆయనను ఆ కొండజాతి అధిపత్యపదవినుంచి బర్తరఫు చేసింది

జమ్మలమడుగువద్ద దొంగనాణాల తయారీ

పరికరాల జప్తు, ముగ్గురి అరెస్టు

జమ్మలమడుగు, నవంబరు 13 ఇక్కడికి 8 మైళ్లు దూరానగల వేపరాలలో పోలీసువారు ఒక ఇంటిపై దాడిచేసి, 29 దొంగ రూపాయి నాణాలనూ, వాటిని తయారుచేసే పరికరాలనూ పట్టుకొని ముగ్గురిని అరెస్టుచేశారు పానకపోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు రిజర్వు పోలీసులు సహాయంతో ఈదాడి జరిపారు.

తుంగభద్రరాజోలిబండ ప్రాజెక్టుల శీఘ్ర నిర్మాణానికి నిర్ణయం

హైదరాబాద్ నాయకులతో ప్లానింగ్ కమిషన్ నిపుణుల చర్చల పర్యవసానం

హైదరాబాదు, నవంబరు 13 హైదరాబాదు ప్రభుత్వంతరపు ప్రతినిధులూ, సంస్థాన సలహాదారు యం కె, వెల్లోడీగారూ, భారతప్రభుత్వం పనువున యన్ వి రామమూర్తిగారి నాయకత్వాన వచ్చిన నిపుణుల సంఘం వారూ కలిసి ఇవాళ ఇక్కడ పైస్థాయి సమావేశం జరిపి, తుంగభద్రా రాజోలీబండ ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేయించడానికి నిశ్చయించారు

తుంగభద్రా, రాజోలీబండ డైవర్షన్ స్కీమును తనిఖీ చేసి యన్ వి రామమూర్తిగారూ, ఆయన సహచరులూ ఇవాళ హైదరాబాదుకు తిరిగి వచ్చారు

ముఖ్యమంత్రి రామకృష్ణరావు, ప్లానింగు మంత్రి బసవరాజు, ఆర్థికమంత్రి మోహిద్దీన్, పబ్లిక్ వర్క్సు మంత్రి నవాబ్ మొహిదీనవాజ్ జంగ్ గార్లూ, ఇంకా కొందరు ఉన్నతాధికారులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు

రామమూర్తిగారు ఇవాళ ఇక్కడ ఒక గోష్ఠిలో మాటలాడుతూ, తుంగభద్రా, ప్రాజెక్టు 1953 జూనుకు పూర్తి అయిపోతుందని చెప్పారు. కాలువల పన్నిటనీ అయిదేండ్లలో పూర్తి చేయవలెనని ఆదిలో అనుకొన్నారు గాని ఇప్పుడు వాటిని రెండేండ్లలో పూర్తి చేయడానికి పథకం వేశారు రాజోలీబండ ప్రధాన కాలువ నిర్మాణం అర్ధభాగం పూర్తి అయిపోయింది మిగిలిన అర్ధభాగం నిర్మాణాన్నీ, కాలువల నిర్మాణాన్నీ త్వరగా ముగించేటట్లు చూడడానికి నిశ్చయింపబడింది "ఇదివరలో కరువు కాటకాలు వచ్చినప్పుడు ప్రజలను రాళ్ళు పగలగొట్టమనీ, బావులు తవ్వమనీ చెప్పేవారు కాని, ఇప్పుడు, అటుపంట కరువుకాటకాలు మళ్లీమళ్లీ రాకుండా ఏదో శాశ్వత పర్యతీసుకోవాలని భారత ప్రభుత్వంవారు నిశ్చయించారని రామమూర్తిగారు చెప్పారు

రాజోలీబండ ప్రాజెక్టుకు రూ 8 కోట్లు అవుతుందని అంచనా వేయబడింది దీని కాలువ పొడుగు 65 మైళ్లు ఉంటుంది. ఈ ప్రాజెక్టువల్ల 75,000 ఎకరాలు సాగుకాగలవని అంచనా వచ్చే మే నెలాఖరుకు ఆనకట్ట నిర్మాణమూ, కాలువలో 25 మైళ్ల మేలా సిద్ధం కాగలదని భావింపబడుతున్నది (స్వ వి)

బండ ప్రధాన కాలువలో ఆనకట్ట నిర్మాణం అర్ధభాగం పూర్తి అయిపోయింది మిగిలిన అర్ధభాగం నిర్మాణాన్నీ, కాలువల నిర్మాణాన్నీ త్వరగా ముగించేటట్లు చూడడానికి నిశ్చయింపబడింది "ఇదివరలో కరువు కాటకాలు వచ్చినప్పుడు ప్రజలను రాళ్ళు పగలగొట్టమనీ, బావులు తవ్వమనీ చెప్పేవారు కాని, ఇప్పుడు, అటుపంట కరువుకాటకాలు మళ్లీమళ్లీ రాకుండా ఏదో శాశ్వత పర్యతీసుకోవాలని భారత ప్రభుత్వంవారు నిశ్చయించారని రామమూర్తిగారు చెప్పారు

రాజోలీబండ ప్రాజెక్టుకు రూ 8 కోట్లు అవుతుందని అంచనా వేయబడింది దీని కాలువ పొడుగు 65 మైళ్లు ఉంటుంది. ఈ ప్రాజెక్టువల్ల 75,000 ఎకరాలు సాగుకాగలవని అంచనా వచ్చే మే నెలాఖరుకు ఆనకట్ట నిర్మాణమూ, కాలువలో 25 మైళ్ల మేలా సిద్ధం కాగలదని భావింపబడుతున్నది (స్వ వి)

మార్కాపురంలోఅగ్నిప్రమాదం

మార్కాపురం, నవంబరు 13 ఈ పట్నం 1 వ వార్డులోని కాలువగట్టు దగ్గర వీధిలో ఆదివారం సాయంకాలం ఒక యింట ఆకస్మాత్తుగా నిప్పు పడి దాని నానుకొని ఉన్న 9 యిండ్లు పరశురామప్రతీతి అయినవి నెరుపు సపయి చానలునుండి నీరు తెచ్చి మంటలు చల్లార్చారు సుమారు రూ 5000/ నష్టమైనట్లు తెలియవచ్చినది. స్వ వి

పశ్చిమగోదావరిజిల్లాప్రజలకు ఇబ్బందికల్గకుండా చర్యలు

చౌకధర దుకాణాలు ఎత్తివేసినమీదట కలెక్టరుకు ప్రభుత్వ ఉత్తర్వు

మదరాసు, నవంబరు 14 పశ్చిమగోదావరిజిల్లా భీమవరం, నిడదవోలు ప్రాంతాలనుండి చౌకధర దుకాణములు మూసివేసినట్లు అందువలన జనం ఇబ్బందుల పాలవుతున్నట్లు రిపోర్టులు అందిన ఫలితముగ జనానికి ఇబ్బంది కలుగకుండా వెంటనే చర్యలు తీసుకొనవలసిందని మద్రాసు ప్రభుత్వం జిల్లాకలెక్టరుకు ఉత్తర్వు చేసింది

ఆహారమంత్రి ఈ విషయాన్ని తెలియజేస్తూ మూసివేసిన చౌకధర దుకాణములను తెరచుటకు లేక తీసివేయుటకు కలెక్టర్లకు సంపూర్ణంగ స్వేచ్ఛ వుందని కూడ వారన్నారు.

వారంరోజుల క్రిందటనే బసంగి పంటవచ్చి బియ్యం విరివిగ లభ్యమౌతున్నందున కొన్నిచోట్ల చౌకధర దుకాణములు మూసివేశారనీ, అందువలన జనానికి చాలఇబ్బంది గలుగుతున్నట్లు తనకు కూడా టెలిగ్రాములు అందాయనీ దానిమీద జనానికి ఇబ్బంది లేకుండా చూడవలసిందిగ కలెక్టరుకు ఉత్తర్వు చేయబడిందని కూడ మంత్రిగారు చెప్పారు.

అస్సాంసరిహద్దుప్రాంతప్రజలపై పాక్ సాయుధబలాల కాల్పులు

షిల్లాంగ్, నవంబరు 18 పాకిస్థాన్ తాలూకు సాయుధ బలాలు అన్నిరకాల అగ్నుతాన ఆయుధాలతోను వచ్చి ఖాసీజయంతియా పర్వత ప్రాంతీయులైన భారతీయులమీద దాడిచేసి, నవంబరు 7, 8, తారీఖులలో పొలాలలో పనిచేసుకుంటున్న జనంమీద కాల్పులు సాగించినట్లు వార్తలు వస్తున్నాయి

కారణం ఏమీలేకుండానే పాకిస్థాన్ ఈ కాల్పులకు దిగినట్లు తెలుస్తున్నది అందువల్ల అస్సాం సరిహద్దు రక్షకులు ఆత్మసంరక్షణార్థం తిరిగి తుపాకులతో ఈ పాకిస్థాన్ సైనికులకు ప్రత్యుత్తరం ఇచ్చారు

అస్సాం ప్రభుత్వం పాకిస్థాన్ సైనికులతో సరిహద్దు తగాదాలు తీవ్రంగా నిరసించడమే గాక తూర్పుబెంగాలు ప్రభుత్వానికి ఒక అభిక్షేపణను పంపినట్లుగూడా తెలియవస్తున్నది

ఇట్టి సరిహద్దు సంఘటనలను గూర్చి పరిశీలించే నిమిత్తం ఈ ఖాసీ జయంతియా ప్రాంతం తాలూకు ఇండియా ప్రాంతపు కమిషనరు, పాకిస్థాన్ ప్రాంతపు కమిషనరు, సమిష్టిగా నవంబరు 18 నుంచి ఒక 16 రోజుల పాటు ఈ ప్రాంతాల్లో పర్యటించనున్నట్లుగూడా తెలియవస్తున్నది

ఖాసీ జయంతియా కొండప్రాంతంలో జామ్‌లియాఖోలా అడవికి చెందిన ఒక ఫారెస్టరును పాకిస్థాన్ సరిహద్దు పోలీసులు ఎత్తుకుపోయి చాలాకాలం వరకు సిల్హెట్ జెయిలులో బంధించి వుంచినట్లు గూడా ఇప్పుడిప్పుడు తెలుస్తున్నది

నేపాల్‌లో చైనా సేనల ప్రవేశం: కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

పాట్నా, నవంబరు 13 చైనీస్ సైనికులు టిబెటు వైపునుంచి నేపాలు మాభాగంలోనికి అక్రమంగా ప్రవేశిస్తున్నట్లు తనకు నమ్మకమైనవార్తలు వచ్చాయని నేపాల్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఆర్. ఏ ఉపాధ్యాయగారు నేడు యిక్కడ ప్రకటించారు 'ఇండియా, నేపాలు టిబెటు సరిహద్దులు కలిసే బైరాటిజిల్లా సీతాపాలు వైపునుండి చైనీస్ సైనికులు నేపాలులోనికి వస్తున్నారు. గత నవంబర్నుండి టిబెటునందలి టాక్లాకోట్‌లో చైనీస్ సైనికులు స్థావరం యేర్పరచుకొన్నారు ఈ సైనికులు నేపాలులోనికి అక్రమంగా ప్రవేశించి పాకాలు వారకాసలు నిర్మించుకోడానికిగాను అడవులలో చెట్లు కొట్టుతున్నారు' అని ఉపాధ్యాయగారు అన్నారు.

అబలసుధ

స్త్రీల సమస్తవ్యాధులకు వజ్రాయుధం

స్త్రీల కుసుమవ్యాధులకు చాల ప్రశస్తమైనది ఆకాల బహిష్టు ఋతురక్తము బాగుగా జారీకాకపోవుట, లేక మిక్కుటముగా స్రవించుట, ఋతుశూల, యోనిశూల, ఒడలు నొప్పులు,నడుము నొప్పులు,తలనొప్పులు,కుంగిపడడ, కాళ్లులాగుట, వెన్నులాగలలో నొప్పి, మనస్తిమితము లేకుండుట, నిద్రపట్టకుండుట, జ్వరము వచ్చినట్లుండుట, వైద్యవికారములు, శిరోరము కృశించుట, అరుచి, బలహీనత, మలబద్ధకము, హిస్టీరియా మొదలగు సమస్తవ్యాధులకు ప్రశస్తమైనది బంధ్యాస్త్రీలు తప్పక పంతనవతులగుదురు పీసా 1-8 రు. 8/- పోస్టేజి 0-14-0.

ఇండియన్ మెడిసన్ హౌస్ (24), లక్ష్మీలాకీస్ రోడ్డు విజయవాడ—3.

గంటల పంచాంగం

నందన సం॥ కార్తిక బ॥ త్రయోదశి
1952 సం॥ నవంబరు 15 శనివారం
శ॥ త్రయోదశి సా 7-12 చిత్రి రా 8-32
వర్జ్యం రా 2-14 ల 3-52 కు
బ॥ చతుర్దశి నవంబరు 16 ఆదివారం
ఆ॥ చతుర్దశి సా 7-6 స్వా రా 8-58
వర్జ్యం రా 2-32 ల 4-8 కు

ఆంధ్రపత్రిక

ఒకరోజయిన యొకరించిన పరిపాలి
మృప్రియమగు తన మనంబున కగు శా
స్త్రారంభ నవనీయమునకి కరయాజమ
పరమపురుషుడపరమాం కెల్లన్-(మహాభారతము)

నందన సం॥ కార్తిక బ॥ త్రయోదశి
శనివారం

చౌకధాన్యం డిపోలు

ఆహారధాన్యాలపై కంట్రోలు రద్దు చేసిన తరువాత కంట్రోలు ధరకు ధాన్యం లభ్యం అవడానికి చౌక దుకాణాలను నడపటం, ఆహారమంత్రి శ్రీసి సుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లు రేషనింగు పద్ధతిని సాగించినట్లేళవుతుంది కంట్రోళ్లరద్దు రేషనింగు పద్ధతి పరస్పరం విరుద్ధమైనవి సిద్ధాంతరీత్యా, వాదరీత్యా ఆహారమంత్రి చెప్పిన దానిలో పటుత్వం లేదనటానికి వీలులేదు కాని వాదం పటుత్వమైనదా పటుత్వరహితమైనదా అన్నది విషయంకాదు అసలు విషయం ఆహారధాన్యం సక్రమంగా, సరసమైనధరకు జనాభాకు లభ్యం కావాలన్నది ప్రభుత్వంగమనించవలసిన దదికథ్రయోలు పద్దుచేయటం మూలాన చౌకధర దుకాణాలను, నడిపే బాధ్యతను ప్రభుత్వం వదలివేసినట్లే ఎంచవచ్చును.

అయితే ఒక ప్రాంతంలో ఆహారధాన్యం లోటు ఏర్పడి, ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య జనానికి ఇబ్బంది ఏర్పడితే కంట్రోలు ఎత్తివేశాం కాబట్టి మనకేం బాధ్యత లేదని ప్రభుత్వం ఊరుకోదుకదా? అలా ఊరుకోడం భావ్యం కూడా కాదు ఆ ప్రాంతంలో అడివరకే చౌకధర దుకాణాలుంటే వాటిని సాగించనైనా సాగించాలి. లేక లోటువల్ల ఏర్పడిన ధర పెరుగుదలను అరికట్టడానికి ధాన్యాన్ని బాగా సరఫరా అన్నా చేయాలి పశ్చిమగోదావరిజిల్లా డెల్టా ప్రాంతంలో చౌకధర దుకాణాలను రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది అయితే డెల్టా ప్రాంతంతోపాటు పాస్తవానికి మెట్టప్రాంతంగా ఎంచబడే ఆడివల్లిగూడెం తాలూకాను కూడా డెల్టాప్రాంతంగా ఎంచి అక్కడకూడా చౌకడిపోలను ఎత్తివేశారు దాంతో పాటకజనానికి ఇబ్బంది కలిగింది చౌకధర దుకాణాలు సాగిందవలసినదని అక్కడి నుండి విజ్ఞప్తులు వెళ్లాయి ఆ తాలూకాలో ధాన్యసేకరణ ప్రమాణంకొద్దే అయినపుడు దాని నిలోటు ప్రాంతంగానే ఎంచాలని వ్యక్తమవుతోంది అలాంటప్పుడు అక్కడి చౌకధర దుకాణాలను సాగించటం న మంజసం అంతేకాకుండా అక్కడి వారడిగింది కూడా డిశంబరు నెల ఖరువరకేగాని ఆ తరువాత కాదు కాబట్టి ప్రభుత్వానికి సిద్ధాంతరీత్యాగాని, ఆచరణ దృష్ట్యాగాని అభ్యంతరం ఉండటానికి వీలులేదు

పశ్చిమగోదావరి జిల్లాలోని ఈ సమయమైనాకూడా అసలు ఇలాంటి పరిస్థితి ఎక్కడైనా వస్తే తాత్కాలిక అవసరాన్ని ఎదుర్కొనడానికి, చౌకధర దుకాణాలను వెంటనే ఏర్పరచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి అందుకు ప్రభుత్వం ధాన్యసేకరణ కొంత సాగించి, ధాన్యాన్ని నిలువచేయవలసి యుంటుంది ప్రభుత్వం ఈ విషయమై ఆలోచిస్తున్నదనీ త్వరలో నిర్ణయానికి రాగలదనీ అనుకొంటున్నారు భారత ప్రభుత్వ అభిప్రాయం కోసం కూడా ఎదురు చూస్తున్నట్లున్నది బహుశః ఢిల్లీలో జరిగే ఆహారమంత్రుల సమావేశంలో తేలవచ్చు కంట్రోళ్లు ముఖ్యంగా ఆహారవస్తువులపై ఒక్కసారిగా తొలగింపబడవని ప్రధాని పండిత నెహ్రూ విస్పష్టం చేశారు ఇదివరకు పద్ధతిని పూర్తికంట్రోలు ధాన్యసేకరణ లేకపోయినా రాష్ట్రంలో అక్కడక్కడ అవసర పరిస్థితి నెదుర్కొనడానికి వీలుగా కొంత ధాన్యాన్ని ప్రభుత్వం నిలువచేయవలసి యుంటుంది ఇలా నిలవచేయడాన్ని ధాన్యసేకరణ, రేషనింగు, కంట్రోలు అనులు జరపమనడం అని అనడానికి వీలు లేదు

శ్రీ యస్. జి. ఆచార్య అస్తమయం

ప్రముఖ తెనుగుపత్రికా రచయిత

మద్రాసు, నవంబరు 14.— పరకుడు, పర్యాటకుడు, ప్రముఖ పత్రికా రచయిత శ్రీ యస్. జి ఆచార్య శుక్రవారం వేకువజామున నిరణించారని తెలుపుటకు విచారిస్తున్నాము కొద్దిరోజులుగా హృద్రోగముచే బాధపడుచు వారంగోలకుతరాయపేట ఆసుపత్రిలోచేరి చికిత్స పొందుతూ వుండిరి. రెండు రోజుల క్రితం పరిస్థితి ప్రమాదించినది

నేటి అపరాహ్ణం రాయలిపిటల్స్ వీధిలో వారి జ్యేష్ఠసోదరుడు అంత్యక్రియలు జరిపారు పలువురు మిత్రులు రాయపేట ఆసుపత్రికివెళ్లి శ్రీ యస్ జి. ఆచార్యగారి భౌతికదేహాన్ని చూచి వారిభార్య శ్రీమతి అన్నపూర్ణాదేవి గారిని, ఇతర బంధువులను పరామర్శించిరి.

శ్రీ యస్ జి ఆచార్య (సింహాద్రి గోవిందాచారి) దాదాపు ముప్పయి సంవత్సరాల క్రితం పెద్దాపురం నుంచి మద్రాసు వచ్చారు పత్రికా ప్రచురణలో వారికి చిన్నవాటినుండే అభిరుచి యుండెను మద్రాసువచ్చి పత్రికారచనను వృత్తిగా పెట్టుకొని స్వీయప్రతిభవల్ల స్వయంకృషివల్ల తెనుగుపత్రికాలోకమున ప్రముఖస్థానాన్ని సంపాదించుకున్నారు. జన్మభూమి, సమదర్శిని, చిత్రగుప్త, ప్రజాబంధు మొదలైన పత్రికలకు సంపాదకులుగా పని చేశారు

చిత్రగుప్త, ప్రజాబంధులకు బహుకాలం సంపాదకులుగా వుండి బాలామంది యువక రచయితలకు ప్రోత్సాహమిచ్చి ఒక తరగతి రచయితలను తయారు చేశారు

తరువాత స్వతంత్రంగా 'చిత్రాంగి' మాస పత్రికను ప్రారంభించి సంవత్సరం క్రితంవరకు నిర్వహించారు

ఆంగ్లవార పత్రికల ప్రచురణ పద్ధతులను తెలుసుకొని ఆ ప్రకారంగా తెనుగు పత్రికలను రూపొందించి ప్రజాసామాన్యంలో పత్రికా పఠనమును దభిరుచికల్గించిరి 'పీరియాడికల్ పబ్లిక్ జర్నలిజం'లో విశేషంగా కృషిచేసి ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు

తెనుగు పత్రికలలో వ్యంగ్యచిత్రములకు (కార్టూన్సుకు) ప్రత్యేక స్థానం కల్పించి, వ్యంగ్య చిత్ర రచనను ప్రోత్సహించిరి వారి 46 సంవత్సరాల జీవిత కాలంలో దాదాపు 30 సంవత్సరాలు మద్రాసులోనే పత్రికా రచయితగా గడిపిరి. ఆరోగ్యం బాగుగా క్షీణించే ముందువరకు కూడా పత్రికలకు వ్రాస్తూనే వచ్చారు వారు వ్రాసిన ఆఖరు వ్యాసం ఆంధ్ర పత్రిక .12 వ తేదీ సంచికలో ప్రకటింపబడింది.

దుఃఖంలో మునిగివున్న వారిభార్య శ్రీమతిఅన్నపూర్ణాదేవికి వారిఇతర బంధువులకు ఇదే మా హృదయపూర్వక సానుభూతి శ్రీ ఆచార్య ఆత్మకు పరమేశ్వరుడు శాంతి నొసగుగాక!

భాషాసేవక సమితిలో సాహిత్యగోష్ఠి

నవంబర్ 16 వ తేదీ ఆదివారం సాయంత్రం 5-30 గంటలకు భాషాసేవకసమితి యూజమాన్యాన టి కె ఎల్ వైశ్యాచారిటిస్ హాలులో (నెం, 586, పైకాఫట్స్ రోడ్ (టిప్లికేన్) జరిగే సభలో ఆంధ్రప్రభ సంపాదకులు శార్ల వెంకటేశ్వరరావు గారు 'ఏకాంకిక' అనే విషయాన్ని గురించి ముచ్చటిస్తారు.

దక్షిణాఫ్రికాపై చర్చ జరిపే అధికారం సమితికి లేదట

రాజకీయ సంఘంలో మలాన్ ప్రతినిధి తీర్మానం

యునైటెడ్ నేషన్స్, నవంబరు 13 దక్షిణ ఆఫ్రికా జాతిభేద శాసనాలనుగూర్చి చర్చచేసే అధికారం సమితికెంతమాత్రము లేదు ఈ సమస్య పూర్తిగా ఆంతరంగికమైనది అంటూ దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం సమితి రాజకీయ సంఘంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది

నిన్నటిరోజున ఇండియా, ఈ సమస్యనుగూర్చి ఒక ప్రతిపాదనను ప్రవేశపెట్టినప్పుడు ఈ కలుగజేసుకొనే అధికారం వున్నదా, లేదా అన్న విషయాన్ని గూర్చి గూడా చర్చ జరిగింది ఈ చర్చలో దా॥ ఆఫ్రికా, ఇండియా, బ్రెజిల్, బ్రిటన్, స్వీడన్, జార్జ్, న్యూజిలాండులు నిన్న ప్రసంగించాయి

ఈ రోజున ఈ సంఘం ముందుకు రెండు తీర్మానాలు వచ్చివున్నట్లున్నా, అందులో ఒక 18 రాజ్యాలు కలసి ప్రవేశపెట్టినట్లున్నా నెప్పారు అందువల్ల ఆ మిగిలిన రెండో తీర్మానం దక్షిణఆఫ్రికా తెచ్చిన తీర్మానం అని తేలిపోతున్నది

పోతే ఈ 18 రాజ్యాల తీర్మానపాఠాన్ని తర్వాత ప్రకటించారు దక్షిణఆఫ్రికాలో జాతి ద్వేష విధానాన్ని గూర్చి పరిశీలించడానికిన్నీ, అంతర్జాతీయంగా దాని ఫలితాలు ఏమిటో తేల్చడానికిన్నీ ఒక కమిషన్‌ను నియమించాలని ఈ తీర్మానం కోరుతున్నది ఈ తీర్మానాన్ని ఆఫ్ఘనిస్థాన్, బొలీవియా, బర్మా, ఈజిప్టు, ఎథియోపియా, గౌతమేలా, హైతీ, ఇండియా, ఇండోనీషియా, ఇరాన్, ఇరాక్, లెబనాన్, లిబేరియా, పాకిస్థాన్, ఫిలిప్పైనులు, సిరియా, సౌదీ అరేబియా, సీమన్‌లు కలిసి ప్రవేశపెట్టాయి.

ఈ తీర్మానం పీఠికలో ఆరబ్-ఆసియా రాజ్యాలు పెప్టెంబరు 12 వ తేదీనాడు సమితి కార్యదర్శికి ఈవిషయాన్ని గూర్చి అందజేసిన సమాచారాన్నిన్నీ, దక్షిణాఫ్రికాప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఏర్పడుతున్న జాతి ఘర్షణను గూర్చిన్నీ పేర్కొనబడింది.

ప్రపంచంలో అన్ని రాజ్యాల్లోను జాతి మతవర్ణ లింగభేదాలతో నిమిత్తం లేకుండా అందరికీ మూలస్వాతంత్ర్యాలు, మానవీయమైన హక్కులు లభ్యం అయ్యేటట్లు సమితి ప్రయత్నించవలసి వుంది. ఇట్టి ప్రధాన విషయాలకు ప్రోత్సాహం ఇచ్చేందుకున్నూ, ఇట్టి విషయాలలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించుకున్నూ, సమితి ఏర్పడి వున్నదన్నది అందరికి తెలిసిన విషయమే అని గూడా ఈ తీర్మానం పేర్కొంటున్నది

సమితి ప్రారంభించబడి తొలి రోజుల్లో, మత ద్వేషాలను, జాతి ద్వేషాలను పరిహరించాలని అది అంగీకరించిన ఒక తీర్మానం విషయమై గూడా ఈ తీర్మానం సమితిని హెచ్చరించింది సమితి ధర్మ ప్రణాళికలో వున్న అన్ని అంశాల ప్రకారమున్నూ ఇందులో పశ్చాత్తాపం పొందివున్న రాజ్యాలు నడచుకోవాలి ఈ ప్రణాళిక సఫలం అయ్యేందుకుగాను ఎట్టి చర్యలను అవలంబించాలో అట్టి చర్యలను వెంటనే అన్ని రాజ్యాలు అవలంబించాలి అని ఆ తీర్మానంలో సమితి అన్ని రాజ్యాలను ఆదేశించివుంది.

దక్షిణాఫ్రికా పార్లమెంటు న్యాయస్థానం

సుప్రీంకోర్టు తీర్పుపై ప్రతిపక్ష నాయకుని ప్రకటన

బ్లంఫాన్‌టీన్, నవంబరు 18.— దక్షిణ ఆఫ్రికా పార్లమెంటు న్యాయస్థానం చట్టం చెల్లదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునుచూచి దక్షిణాఫ్రికాలో హాయిగా గాలి పీల్చుకుంటున్నారని మలాన్ ప్రతిపక్ష శ్వేతజాతి నాయకుడు స్ట్రాస్ నేడు ఒక ప్రకటన చేసారు

రంగుజాతి ఓటుజనం ఓటర్లు తెల్లజాతి ఓటర్ల జాబితాలో వుండడానికి తమ పార్టీ ఎందుకు అంగీకరిస్తున్నదీ ఆయన ఈవిధంగా వివరించారు ఈ రంగుజాతి జనం (అంటే కలర్‌డ్ జాతులు) తెల్లవారి పరిపాలనను అంగీకరించి, దాన్ని బలపరుస్తున్నాయి తెల్లవారికి అనేక శతాబ్దాలుగా విరుద్ధజాతులను వారి దక్షిణ ఆఫ్రికాలో అదుపులో వుంచడానికి తోడ్పడ్డాయి వీరు తప్ప తక్కినవారంతా ఆఫ్రికాజాతి మృగాలుగా వ్యవహరించారు అందువల్ల ఇప్పుడు ఒక మూల ఆఫ్రికన్‌లు ఇండియన్ శాసనోల్లంఘనం చేస్తుంటే, మరోవంక దుర్మార్గులు దౌర్జన్య చర్యలకు దిగుతుంటే, తెల్లజాతివారు, ఈ రంగుజాతి జనాన్ని పదులుకోవడం భావ్యమైన విషయం కాదనే మా పార్టీ భావిస్తున్నది వారి విశ్వాసాన్ని మనం పదులుకొనేందుకు వీలులేదు వారితో మనం సంప్రత్యాన్యాసం చేసేందుకు వీలులేదు. పోతే ఇక దక్షిణఆఫ్రికాలో తెల్లజాతి జనం ఆధిపత్యం చెల్లుబాటు కావాలంటే ఎక్కువగా యూరోపియన్‌లను ఇక్కడికి తీసుకురావాలి అని ఆయన అన్నారు

దక్షిణ ఆఫ్రికా ప్రధాని డా॥ మలాన్ ఇంకా ఈ తీర్పునుగూర్చి ఎట్టి వ్యాఖ్యానమూ చేయలేదు అయితే రేపురాత్రి ఆయన ఆరంజ్ ఫ్రీస్టేటులో ఓడెన్‌డాల్ ప్రస్‌లో మాట్లాడుతారు ఆ సందర్భంలో తన భావాన్ని ఆయనవ్యక్తీకరించగలడని అంతా అనుకుంటున్నారు.

అదీకాక దా॥ ఆ॥ ప్రభుత్వంగూడా ఈ తీర్పుపై ఎట్టి భావాన్ని ప్రకటించలేదు అయితే, ఇక ఇద్దరు మంత్రులు వ్యక్తంచేసిన భావాలనుబట్టి, ఈ తీర్పును ప్రభుత్వం అంగీకరించకపోవచ్చునని తెలుస్తున్నది ప్రసుతానికి ఈ తీర్పుకట్టుబడివుండి, ఎన్నికల్లో పార్లమెంటు న్యాయస్థానం ముఖ్య సమస్యగా మలాన్ పార్టీ ప్రజల అభిప్రాయాన్ని (దక్షిణఆఫ్రికాలో ప్రజలంటే తెల్లజాతివారే) గ్రహిస్తుందని అభిజ్ఞులు భావిస్తున్నారు

దక్షిణాఫ్రికాకు అమెరికా సహాయం

అపాత్రదానమేనని విజయలక్ష్మి విమర్శ

న్యూయార్కు, నవంబరు 13. అమెరికా ప్రభుత్వం దక్షిణఆఫ్రికాకు ఆర్థికసహాయం చేయడం అపాత్రదానంలోకి చేరుతుందనీ, ఈ సహాయాన్నిబట్టి దక్షిణాఫ్రికా ప్రభుత్వపు ప్రతిపక్ష విధానాలను అమెరికా ఆమోదిస్తున్నదని లోకులు అనుకుంటారనేది అగా వుండగా, దీనివల్ల యితరమైన అనర్థాలుకూడా అవకాశం దాపురించగలవనీ, భారతప్రతినిధి వర్గనాయకురాలు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఈ వేళ యిక్కడ రేడియోలో ప్రసంగిస్తూ హెచ్చరిక చేసింది

దక్షిణాఫ్రికా ప్రభుత్వపు జాతి వివక్షణ విధానాలకు ఫలితంగా ఆదేశ ఆర్థిక వ్యవస్థ నానాటికీ తీసికట్టై పోతున్నది అట్టి ప్రభుత్వాన్ని అమెరికా ఈ ఋణాలవల్ల ఇప్పుడు బలపరుస్తున్నట్టయింది దక్షిణ ఆఫ్రికా ఈ దుష్టవిధానాల ప్రభావం అప్పటికే కెన్యాలోకి కూడా ప్రసరించింది. ఈ విధానాలను ఇలాగే కొనసాగించినట్లయితే, ముందు ముందు అవి యింకా ఎట్టివిషమ పరిణామాలకు దారితీస్తాయో చెప్పలేం ఆ విషయం ఊహించడానికేభయం వేస్తోంది ఈ విద్వేషాలు రగిలి రగిలి తుదకు హఠాత్తుగా శ్వేతజాతులకు శ్వేతేతర జాతులకు మధ్య భయంకరమైన సంగ్రామం ప్రజ్వరిల్లడాని కూడా అవకాశం లేకపోలేదు ఈ దారుణ విపర్యాసాన్ని నివారించడానికి మనం అంతా కలిసికట్టుగా కృషిచేయాలి" అని భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఈ వేళ ఇక్కడ రేడియో ప్రసంగంలో హెచ్చరిక చేసింది

హైద్రాబాదు శాసనసభ

శీతాకాల సమావేశం

చర్చకు రానున్న తీర్మానాలు

హైదరాబాదు, నవంబర్ 18 ఈ నెల 21 వ తేదీనాడు ప్రారంభమై డిసెంబర నెల చివరదాకా సాగనున్న హైదరాబాదు శాసనసభ తృతీయ సమావేశం తాలూకు తాత్కాలిక కార్యక్రమం ఇవాళ ప్రకటింపబడింది ఒక అధికారబిల్లు, 3అనధికారబిల్లులూ ఈ సమావేశంలో ప్రవేశపెట్టనున్నారు ఈ సమావేశంలో చర్చకై ఇంతవరకూ 15 అనధికార తీర్మానాలు వచ్చాయి వర్షీకాలు తీసుకొన్నందుకుగాను నిజాం నవాబుకు ఇస్తున్న పరిహార ద్రవ్యాన్ని ఆపివేయవలెననీ, ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రం తీసుకోవడం ప్రజాస్వామికానికి వ్యతిరేకమనీ, భాషా ప్రయుక్తంగా సంస్థానాన్ని విభజించవలెననీ, సంస్థాన ఉద్యోగాలను భర్తీ చేసేపటప్పుడు స్థానిక ప్రతిభకు ముఖ్యంగా ప్రాధాన్య మివ్వవలెననీ, నిర్బంధ విద్యను ప్రవేశపెట్టుటకు వెంటనే చర్య తీసుకోవలెననీ, సలహాదారుపదవిని రద్దుచేయవలెననీ వచ్చిన తీర్మానాలు అందులో ముఖ్యమైనవి.

(స్వ వి)

ఆంధ్రవిద్యార్థి విజ్ఞానసమితి

మన్నవురి ఆంధ్రవిద్యార్థి విజ్ఞాన సమితి అధ్యర్యాన 15 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు అర్జున కళాశాలలో సంగీత పోటీలు జరుగుతాయి సాయంత్రం రంగంలకు బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతన గవర్నమెంటు ఆర్టుసుకళాశాలలో సభ జరుగుతుంది వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతారు శ్రీమతి కోమల, మాధవపెద్ది సత్యంగారల సంగీతం, లా కాలేజి, లయోలా కాలేజి, క్రియ స్తువకళాశాలవిద్యార్థుల ఏకాంతి నాటికప్రదర్శనము జరుగుతుంది.

తూర్పు బెంగాల్ హిందువుల వలస

ప్రజాసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13 తూర్పుబెంగాల్ నుంచి హిందువులు కొందరికుటుంబాలవారికి అసలు కారణాలు అచ్చటవారికి రక్షలేదన్న భయం ఒకటి, ఆర్థికంగా ఇబ్బందులుకలుగుతున్నవి కావలసిన వస్తువులుంటం రెండు అని ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నేడు పార్లమెంటులో శ్రీ అరుణచంద్రగుహ వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ వ్యక్తం చేసారు

అయితే ఆగస్టు పెప్టెంబరు నెలలలో ఈకొందరికి ప్రవాహం ఎక్కువ కావడానికి ఫ్యాస్ పోర్టు పద్ధతి అమలు గూర్చిన అనుమానాలు కారణం కావచ్చునని, ఎందుచేతనంటే ఈపద్ధతిని అమలు జరిపిన అనంతరం ఇక గూడా లుప్రయాణాలు గూడా కష్ట బాధ కలుగలదని వీరు భావించినట్లు కన్పిస్తున్నదని ఆయన తెలియజెప్పారు.

పోతే ఇండియానుంచి, తూర్పు పాకిస్తాన్‌కుపోయే ముస్లింలసంఖ్య, అచ్చటనుంచి, ఇండియాకు వస్తున్న ముస్లింలసంఖ్యను మించి వున్నట్లు లెక్కలవల్ల తేలుతున్నదనిగూడా నెహ్రూ తెలియజేసారు ఈ సంవత్సరం ఏప్రిల్ అక్టోబరునెలల మధ్య 618340 మంది ముస్లింలు ఇండియానుంచి పాకిస్తాన్‌కు వెళ్లారు ఇదే కాలంలో అచ్చటనుంచి ఇండియాకు 422220 మంది ముస్లింలువచ్చారు ఈ కాలంలో ఇండియానుంచి ఎక్కువమంది ముస్లింలు పాకిస్తాన్‌కు ఎక్కువగాపోయిన సూచనలు కన్పిస్తాయి ఇక సెప్టెంబరు, అక్టోబరులలో ఇందులో పెద్దహెచ్చుమీరేలేదు.

అప్పానుంచి ఇదే కాలంలో తూర్పుపాకిస్తాన్‌కు రైళ్లమీదుగాని, రోడ్లమీదుగాగాని 188960 మంది ముస్లింలు వెళ్లారు తూర్పు పాకిస్తాన్ నుంచి అప్పానుంచి 1405633 ముస్లింలు వచ్చారు పశ్చిమ పాకిస్తాన్ నుంచి ఇండియాకు వస్తున్న ముస్లింల సంఖ్య ఎప్పుడూ అల్పమే అక్టోబరు నెల మొదట పక్షంలో 1808 మంది మాత్రం పశ్చిమ పాకిస్తాన్ నుంచి ఇండియాకు వచ్చారు

ఇక పాకిస్తాన్ నుంచి వచ్చిన కొందరికుటుంబాలను గూర్చి నెహ్రూ పార్లమెంటు ముందు ఈ క్రింద లెక్కలు వుంచారు జరిగిన కొద్దినెలలుగాను తూర్పు పాకిస్తాన్ నుంచి ఇండియాకు 180000 మంది కొందరికుటుంబాలవారు వచ్చారు త్రిపురాకు 25000 మంది వచ్చారు 1952 జనవరి నెల మొదలు అక్టోబరు 15 వరకు ఇండియాకు తీర్పుపాకిస్తాన్ నుంచి వచ్చిన హిందువుల సంఖ్య 1495966 ముస్లింలసంఖ్య 584967 ఇదే కాలంలో పశ్చిమ బెంగాలు నుంచి తూర్పు పాకిస్తాన్‌కు 1609438 హిందువులు, 694498 ముస్లింలు తిరిగి వెళ్లిపోయారు పోతే అస్సాంకు ఇదే కాలంలో 209059 మంది హిందువులు, 1218884 మంది ముస్లింలు తూర్పు పాకిస్తాన్ నుంచి వలస వచ్చారు 172007 మంది హిందువులు, 209896 మంది ముస్లింలు వెళ్లారు

దండగర్ర మాలపల్లెలో అగ్నిప్రమాదం

100 పాకలు పరశురామప్రీతి

నిడదవోలు, నవం 18: దండగర్ర గ్రామానికి చెందిన మాలపల్లెలో నిన్న సాయంత్రం అగ్నిప్రమాదము సంభవించి సుమారు 100 తాటియాకులయిండ్లు పరశురామప్రీతి అయినవి నిడదవోలు అగ్నిమాపకదళంవారు, ఈ కబురు తెలిసినవెంటనే అక్కడకు వెళ్లి రాత్రి 1గంటలకుమంటలుపూర్తిగా ఆర్పివైచి యీ పుదయమే తిరిగి వచ్చారు సుమారు 200 కుటుంబములు బీదవారేజనులు నిల్వనీడకలేక బాధపడుతున్నట్లు తెలుస్తున్నది. స్వ వి.

ఆంధ్ర ఎం. ఎస్. సి డిగ్రీ

వాల్తేరు, నవం 11 ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్‌వారు శ్రీ కోహనుమంతరావు (బి ఏస్, సి ఆనర్సు) గారికి మొదటి తరగతిలో, ఎం ఎస్ సి డిగ్రీ బహూకరించ నిశ్చయించారు

30 వేల పెట్టుబడికి ఏడాదిలో 24 వేల లాభం

సికిందరాబాదు, నవంబరు 14 ఒకానొక పంగార ఫ్యాక్టరీ కార్మికులు సాలుకండ్ల కిందట 30,000 రూ పెట్టుబడిపెట్టి ప్రారంభించిన ఒక సహకారసంఘం ఒక్క ఏడాదిలో 1951-52) 24,000 రూ ల లాభాలు సంపాదించింది శిక్కర్ నగర్ పంచదార ఫ్యాక్టరీ మజ్దూరు సభవారు నడుపుతున్న ఈ సహకార సంఘం ఒక సినిమా మందిరాన్నీ, ఒక కొట్టును కూడ నిర్వహిస్తున్నది ఇంకా ఈ సహకార సంఘం ఎన్నో పెద్దపెద్ద కోరికలు పెట్టుకొన్నది నిజాం పంచదార ఫ్యాక్టరీలో పనిచేస్తున్న రమారమి 15,000 మంది పనివారికి ఈ సంఘం ఇంకా ఒక పిండిమర, ఒక ఎలెక్ట్రిక్ లాండ్రీ, ఒక బస్ ఫ్యాక్టరీ ఒక బూజాలు కూడ నడపదలపెట్టింది.

సాహితీ విస్తృతి

యువకులకు ఓ. పుల్లారెడ్డిగారి ఉద్బోధ

మద్రాసు, నవంబరు 14 "ప్రస్తుతం మా ఉత్సాహశక్తులన్నిటినీ సాహితీ విస్తృతికి వినియోగిస్తూ ఉండటం ప్రశంసనీయం ఈ వుత్సాహం సక్రమమార్గాల నడచినప్పుడు ఎంతో ప్రయోజనాన్ని సాధించగలదో, అది దారితప్పినప్పుడు అంతే ప్రమాదాన్ని కూడ తేగలదు మొన్న జరిగిన ఎన్నికలలో ఒక కొత్త పంథా కనిపించింది అది తాత్కాలికమో లేక స్థిరంగా ఉండేదో నేను చెప్పలేను ఒక కొత్త ఆదర్శం జయం పొందాలి అది గనుక స్థిరంగా జయాన్ని పొందితే సంస్కృతీ స్వాతంత్ర్యానికి వ్యాఘాతం కలుగగలదు భావస్వాతంత్ర్యం అరికట్టబడగలదు అందువల్ల రాబోయేకష్టనష్టాలను జాగ్రత్తగా ఆలోచించుకోండి" అని మద్రాసుప్రభుత్వ హోంశాఖ కార్యదర్శి ఓ పుల్లారెడ్డిగారు నిన్న పాయంత్రం మ్యూజియం థియేటరులో చెన్నపురి ఆంధ్రవిద్యార్థి విజ్ఞానసమితి సంస్కృతి ఉత్సవాలను ప్రారంభిస్తూ చెప్పారు శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు అధ్యక్షతవహించారు

విద్యార్థిసంఘాధ్యక్షులు వి. రామచంద్రరావుగారు సదస్యులకు స్వాగతమిస్తూ వక్తృత్వం, సంగీతం, కళలు, వ్యాసరచనల్లోను పోటీ పెట్టి నెగ్గినవారికి ఈ సాలు బహుమతులు ఏర్పాటు చేశామనీ, ఈ ఉత్సవాల జయప్రద నిర్వహణకు అంతా తోడ్పడాలనీ అన్నారు

అధ్యక్షులు తమ తొలిపలకరింపులో ఇల్లా చెప్పారు "సంగీతం, కళ, వ్యాసరచన పోటీలలో మీరు మంచి కృషి చేయడం ప్రశంసనీయం మన వాయకులలోఉన్న అనైకమత్యం అనుదినమూ పత్రికలలో మీరు చూస్తూనే ఉంటారు మీరైనా అనైకమత్యం లేకుండా ఏకీభావంతో వ్యవహరిస్తే సవ్యఉత్సాహాన్ని, సవ్యచైతన్యాన్ని ప్రేరేపించగలరు. ప్రాచీన కాలం నుంచీ ఆంధ్రులు హిందూదేశ చరిత్రలో ఉత్కృష్టస్థానాన్ని ఆక్రమించారనీ మహాత్కృష్టమైన సంస్కృతి కలవారనీ మీరు గ్రహించాలి విశేషాలలో విజ్ఞానజ్యోతిని మొట్టమొదట వినిపించినవి ఆంధ్రులే కాకతీయులు, విజయనగరరాజులు, దక్షిణదేశానికి సింహళానికి వెళ్లి ఆంధ్ర సంస్కృతీ లతను పాగుకొల్పి అనేకవిధాల దాన్ని పుష్పింపజేశారు తంజావూరు, మధురలలో తెలుగునే రాజభాష అయింది ఆంధ్రేతరులుగూడా వారిచ్చిన ఆదరంవల్ల తెనుగు నేర్చుకొని తెనుగులో కవిత్వం చెప్పారు తర్వాతి అక్కడ వచ్చిన మహారాష్ట్ర ప్రభువులు తెనుగునే రాజభాషచేసుకొని ప్రోత్సహించారు ఏకోజీ వ్రాసిన తెనుగు రామాయణం తంజావూరు సరస్వతీ మహాల్ గ్రంథాలయంలో ఉంది రాజరాజనరేంద్రుని కాలంలో పన్నయ్యభట్టు ఆంధ్రభారతం బయటబడింది క్షేత్రయ్య, త్యాగరాయలు గానకళకు పెరుగు తెట్టారు. మన పూర్వ తెనుగు ఘనకార్యాలు చేశారు వాటిని చూసి ఉప్పొంగిపోతే చాలదు. దాన్ని చూచి సంస్కృతి కొత్త తరహాపంతెచ్చి దాన్ని విలక్షణాలి మనం అన్ని విధాలా ప్రాచీనాంధ్ర సంతతివారమని పగర్వంగా చెప్పుకు తిరగడానికి తగినట్లు వ్యవహరించాలి"

పుల్లారెడ్డి గారు ప్రారంభోపన్యాసంలో ఇల్లా చెప్పారు! "మనకు కలసి వ్యవహరించగల శక్తి లేదని పదేపదే అంటూ ఉంటారు. ఇది మన ఆంధ్రులాక్కడికగాదు భారతీయులందరిలోనూ ఉండేదేమో ననిపిస్తుంది. విద్యార్థులలోఉన్న అసాధుమైన శక్తిని నేను ప్రశంసిస్తున్నాను స్వరాజ్యసమరంలో ఆంధ్రులు ముందజబేసి ఎన్నెన్నో త్యాగాలుచేశారు ఇప్పుడు యువకులు ఇట్టి సంస్కృతీత్రాగసంగాల్లో నిమగ్నంగా పడటం ప్రస్తుతించదగింది ఆంధ్ర సంస్కృతి ప్రశస్తమైనది అయితే అది భారతీయ సంస్కృతిలోనే అంతర్భాగమే మీ సంస్కృతి సప్తాహంలో ఏ విధంగా అనుబంధం పెడ్తారోగాని, మన రాజభాష అయిన హిందీకి గూడా తావు కల్పించండి తెనుగు హిందీ రెండూకలసి మనదేశంలో వృద్ధిపొందగలవు భారతీయ గౌరవాన్ని ప్రతిష్ఠలను ఇనుమడింప చేసేటట్టు ప్రపంచదేశాలలో భారతదేశానికి అర్హమైన స్థానం లభించేట్టు భారతీయులుగా మీరు వ్యవహరించాలి

అధ్యక్షులు తుదిపలకరింపుల్లో ఆంధ్ర సాంస్కృతి చరిత్రను విపులంగా వివరించి భావిశేయస్సుకు గత చరిత్రను పోషణం చేసుకోవాలన్నారు ఎం శ్రీరామశాస్త్రి ప్రెసిడెన్సీ విద్యార్థి వీణ, శ్రీఘంటసాల వెంకటేశ్వర రావుగారి పాట, పెటర్నరీ, పచ్చియప్ప కళాశాల విద్యార్థులచే ఏకాంకనాటిక ప్రదర్శనలు జరిగినతరువాత కార్యదర్శి కడాపు వెంకటేశ్వరరావుగారి అభివందనాలతో సభ ముగిసింది

మోటారుభాగాల ధరలు

15 తేదీ శనివారంనాడు యిక్కడ జరిగే మోటారు వర్తకుల సభలో మోటారుభాగాల ధరల చర్చకువస్తుంది మోటారుభాగాల ధరలు చాలా హెచ్చుగా పుట్నాయని వాణిజ్యశాఖ మంత్రి శ్రీకృష్ణమాచారి ప్రకటించి వుండెనని పాఠకులకు తెలిసేవున్

...ర్నూలు మునిసిపల్ ఎన్నికతగాదా

...వ వార్డునుంచి మూసాఖాన్ ఎన్నికైనట్లు తీర్పు

...కర్నూలు, నవంబరు 13 ఈపుర... సంఘానికి 36 వ వార్డునుంచి... సుబ్రహ్మణ్యంగారి ఎన్నికను రద్దు... మహమ్మదుఖాన్ గారు ఎన్నికైనట్లు ...యిస్తూ ఎన్నికల కమీషనరు నేడు... చెప్పారు మూసాఖాన్ గారు... ఓటర్లున్న ఓటీషనుపై ఈ తీర్పు... చ్చింది వారాపిటీషన్లో ఇల్లా తెలుపు... న్నారు ఎన్నికోద్యోగి వారు... ప్రతివాదికి ఎన్నికలో కేవలం 290 ఓట్లు... చ్చినట్లు ప్రకటించి లాటరీ వేసి... ందులో ప్రతివాది వాదిపేరు రాగా... ఎన్నికైనట్లు ప్రకటించారు... ప్రతివాదికి పడినవోట్లలో రెండు... ఓటర్లు కాని వారు మారుపేర్లతో వచ్చి... సినట్టివి. అసలు ఓటర్లు ఇద్దరూ... కాతీతవచ్చి వారు వేశారు. అవిధంగా... కు వచ్చినవోట్లు అధికం కనుక... ప్రతివాది ఎన్నికను రద్దుచేసి నేను ఎన్ని... నట్లు ప్రకటించవలసింది జడ్జీగారు... తమపేరుతో పడిన ఓటును ప్రతివాది... ట్లలోనుంచి తీసివేసి, వాదిఓట్లకు... పోలీ అరీత్యా వాదికి 291, ప్రతి... దికి 289 వస్తాయనీ, లాటరీ వేయడం... సరమనీ అభిప్రాయపడి, పైవి... గా తీర్పు ఇచ్చారు వాదికి ఖర్చులు... డా మంజూరుచేశారు స్వ వి

...న రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ ఎన్నిక

రాజమండ్రి, నవం 11 ఈ పట్టణ... మునిసిపల్ చైర్మన్ ఎన్నిక 21 తేదీన... జరుగుతుందని యీ రోజునే సభ్యులకు... నోటీసులు అందాయి పట్టణములో... ...పుడి బయలుదేరింది యునైటెడ్... ...ంటు (ప్రజా-పోపులిస్టు) యిది... ...లో చైర్మన్ గా వున్న డాక్టర్... బి. వాశ్వేశ్వరరావుగారి పే వారి... ...ర్ అభ్యర్థిగా నిలువబెట్టుచున్నట్లు... ...యించారు కమ్యూనిస్టులు అయ్యం... ...రి చిరంజీవులుగారిని నిలువబెట్టేటు... తెలుస్తున్నది స్వతంత్రులలో... ...హ్మా అప్పలస్వామి, డాక్టర్ రెబ్బా... ...గడ కుబ్బరామయ్య, బి పేకాంద... ...గారు కమ్యూనిస్టులు సపోర్టుయిస్తే... ...బడలని ప్రయత్నం చేస్తున్నట్లు... ...లు స్తున్నది పార్టీబలాలు. యు... ...ంటు 15, స్వతంత్రులు 11, కమ్యూ... ...స్టులు 10 (స్వ వి)

విజయవాడ వైస్ చైర్మన్ ఎన్నిక

15 వ తేదీ సమావేశం రద్దు

విజయవాడ, నవంబరు 13 విజయ... పురపాలక సంఘ ఉపాధ్యక్ష... పదవికి ఎన్నిక నిమిత్తం పురపాలక సం... సమావేశం నవంబరు 15 తేదీనజరుగు... ...ంచని పురపాలక సంఘ ఎక్సు అఫిషి... గా చైర్మన్ శ్రీ శివసుబ్రహ్మణ్యం... ...రు ప్రకటించారు. కాని తర్వాత... ...గా విషయాన్ని ప్రభుత్వ దృష్టికి... ...ందరు కౌన్సిలర్లు తీసుకురాగా ప్రభు... ...త్వసలహాపనుసరించి ఈ సమావేశాన్ని... ...పు చేస్తూ తిరిగి ఉత్తర్వులు జారీ చే... ...శారు చట్టప్రకారం, ఉపాధ్యక్షు... ...న్నికకై పురపాలక సంఘ సమావే... ...శాన్ని ఏర్పాటుచేయవలసినది ఎన్ని... ...న అధ్యక్షుడుగాని, ఎక్సు అఫిషియో... ...చైర్మన్ గాదని కొందరు కౌన్సిలర్లు... ...ప్రభుత్వానికి వ్రాశారు. స్వ వి

...2 న ప్రొద్దుటూరు వైస్ చైర్మన్ ఎన్నిక

ప్రొద్దుటూరు, నవం 12 ఈ పుర... లక సంఘం ఉపాధ్యక్షుని ఎన్నిక... జరుగుతుందని చైర్మన్ జాటూరు... ...కటసుబ్బయ్యగారు తెలియజేశారు

...గ్గయ్యపేట నంది... ...ండ ప్రాజెక్టు... ...హాసభ

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, నవంబరు 13 నవం... 16 వ తేదీన జగ్గయ్యపేటలో... ...పనున్న వందికొండ మహాసభకు... ...ంధ్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ... ...ం సంజీవ రెడ్డిగారు అధ్యక్షత... ...గా స్తారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు... ...ధాన కార్యదర్శి శ్రీ కాకాని... ...కటరత్నంగారు జండా ఎగుర... ...స్తారు

...మైసూరు ప్రభుత్వ రిటైర్డు చీఫ్... ...జనీరు శ్రీ యం నరసింహయ్య... ...రు మహాసభను ప్రారంభిస్తారు

...మహాసభలో హైదరాబాదు... ...ష్ట్రంనుండి, శ్రీ యుతులు కొండా... ...కటరెడ్డి (హైదరాబాదు మంత్రి),... ...గార్ జములాపురం కేశవరావు,... ...ం యస్ రాజలింగం, (హైదరా... ...దు యం యల్ ఏ) కాంచనపల్లి... ...కట రామారావు (హైదరాబాదు... ...ం యల్. ఏ) యన్ పరోత్తిరెడ్డి,... ...దిరాజు రామకోటేశ్వరరావు... హైదరాబాదు ప్లానింగు కమిటీ... ...య్యలు) మద్రాసు రాష్ట్రంనుండి శ్రీ... ...తులు నరసింహదేవర సత్యనారా... ...ణ యం యల్ సి, మోటూరు... ...నారాయణ యం యల్. సి,... ...న్నెలకంటి రాఘవయ్య, కల్లూరు... ...ప్రదమాలి, బెజవాడ గోపాలరెడ్డి,... ...కు పేని భాస్కరరావు, యం ఆరి... ...గ్నారావు, ఉయ్యూరు కుమారరాజు,... ...వ్యదేవర కాశీశ్వరరావు, శ్రీమతి... ...టకూరు ...క్కికొంతమ్మ మొద... ...వారు వచ్చి మహాసభలో ఉపన్య... ...సుగుం.

తాసిల్దారు ఉత్తరువుపై సవాల్

హైదరాబాదు హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు

హైదరాబాదు, నవం 13 సక్రమమైన యజమానీ, స్వాధీనదారూఅయిన తనను తొలగించి తన భూఖండాలను మరెవరికో భుక్తపరుస్తూ భర్తానిజల్లా కింగోలి తాసిల్దారు చేసిన ఉత్తర్వును సవాలుచేస్తూ బంకట్లాల్ అనే ఆయన పెట్టుకొన్న రిట్ దరఖాస్తును హైదరాబాదు హైకోర్టువారు ఇవాళ దాఖలు చేసుకొన్నారు

తనవాద మేమిటో విచారింపకుండా తన పరోక్షంలో తాసిల్దారు తన ఉత్తరువు చేశాడనీ, తనను కాదని ఆ భూములను పుచ్చుకొన్న ఆ గోవిందర్, కాడోజీగార్లు రక్షితకాలుదాట్లు అవునో కాదో కూడ తాసిల్దారు పరీక్షించినట్లు కనబడదనీ బంకట్లాల్ గారు తమ దరఖాస్తులో తెలుపుకొన్నారు

కొత్త ప్రధాన న్యాయమూర్తి పదవీ స్వీకారం

హైదరాబాదు, నవంబరు 18: అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తిగా ఉంటూవచ్చిన లక్ష్మీ కింకర మిశ్రాగారు నేడు హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ స్వీకారం చేశారు. న్యాయవాదిసంఘంవారి తరపున, బెంచి తరపున ఆయనకు ఆతిథ్య సత్కారం జరిగింది తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ పత్రావు పళనిత్కర్, అడ్వొకేట్ జనరల్ రాజారామయ్యరు గార్లు, తదితరులు అభినందనలు తెలిపిన పిమ్మట మిశ్రాగారు హైకోర్టులోని వివిధ భాగాలకూ వెళ్ళి అన్నీ సవిమర్శగా చూచి వచ్చారు ఆ పర్యవేక్షణలో ఆయన రికార్డుల శాఖలో భద్రపరచి యుండిన 147 సంవత్సరాలనాటి ఒక రికార్డును చూచి తిమ హర్షం వెల్లడించారు. (స్వ వి)

తాండూరులో సాయుధ దొంగల పట్టివేత

గ్రామస్థుల ధైర్యసాహసాలు

సికిందరాబాదు, నవంబరు 12 గత ఆదివారంనాడు గుల్బర్గా జిల్లాకు చెందిన తాండూరు గ్రామస్థులు సాహసించి, ధైర్యంచేసి ఆరుగురు సాయుధ బందిపోటు దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు ఆ దొంగలవద్ద కొన్ని యం యల్ తుపాకులూ, కొంత సుందుసుండు సామగ్రీ, కొన్ని వేల ఖరీదు చేసే దొంగిడీ సొత్తుకూడా దొరికాయి. ఈ జట్టువారి మరిఅయిదుగురు మాత్రం, తమను చుట్టుముట్టిన గ్రామస్థుల చక్రవ్యూహాన్ని ఎలాగో తప్పించుకొని పారిపోయారు

ఢిల్లీనుంచి రామకృష్ణరావుగారి తిరిగి రాక

సికిందరాబాదు నవంబరు 18 ఢిల్లీలో వారం రోజులు మకాం వేసి, జాతీయాభివృద్ధిసమితి సమావేశంలో పాల్గొని, ప్రధాని నెహ్రూ అర్థికమంత్రి దేశముఖ్ సంస్థానాల మంత్రి కట్టూగార్లతో సంప్రతింపులు సాగించి వెళ్లినపని పూర్తిచేసుకొని హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ఇవాళ మధ్యాహ్నం హైదరాబాదుకు తిరిగివచ్చారు

కీ॥వ కాంగ్రెసు మహాసభను గురించి మాట్లాడడానికై కాంగ్రెసు కార్యదర్శి బలవంతరావు దేబాయిగారు పిలువగా వెళ్లిన హోం మంత్రి బిందూగారు రేపు తిరిగి వస్తారు

కరీంనగర్ కాంగ్రెసు ప్రముఖుడు మనోహరరావుగారి మృతి

వరంగల్, నవంబరు 8 కరీంనగర్ జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్ మనోహరరావుగారు నేడు హనుమకొండ సివిల్ ఆసుపత్రిలో చనిపోయారని ప్రకటించుటకు విచారిస్తున్నాము నెలరోజులకు పూర్వము 'కుక్క' కరచినను చికిత్సాసమయం దాటిపోయినందున దానికి మందు వేసే లేదని తెలియడంతోనే, వందలాది కాంగ్రెసు కార్యకర్తలు, ప్రదేశికాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి నరసింహారావు, వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులు శ్రీయుతులు బొమ్మకంటి సత్యనారాయణ, హయగ్రీవాచారిగార్లు తదితర మిత్రులు బంధువులు కడుదుఃఖిస్తు ఆసుపత్రి ఆవరణలో గుమిగూడినారు శవము ఊరేగింపు సగౌరవంగా జరిగి దహనక్రియలు జరిగినవి

శ్రీ మనోహరరావుగారి వయస్సు 28 సం॥ ఇరువురు పిల్లలున్నారు ఈయన తనవిద్యార్థిదశనుండియే స్వతంత్రోద్యమాలలో పాల్గొని హైదరాబాదు విమోచనకై అత్యంత పాలుపోసి తీవ్రంగా పోరాటాన్ని నడిపిన కాంగ్రెసువాది నిర్మాణ కార్యకర్త, వివిధ రాజకీయ పక్షాల మన్నన లందుకొనగల్గిన దేశసేవకుడు, స్థానిక రేబర్ కాంగ్రెసు హమాలీ యూనియన్, బండి హమాలీయూనియన్, కేంద్ర కార్మిక సంఘము మొదలగు సంస్థలవారు సంతాప సభలను జరిపినారు

స్థానిక పౌరసంఘ ఆధ్వర్యమున జర్గుచున్న తెలంగాణా మున్సిపల్ కౌన్సిలర్ల మహాసభల సందర్భం ఏర్పాటు చేయబడిన బహిరంగ సంతాప సభగా ఉపసంహరింపబడినది. స్వ వి

నామినేషన్ల పద్ధతి అభివృద్ధి నిరోధకం

వరంగల్లుసభలో చలపతి రావుగారి ప్రసంగం

వరంగల్, నవంబర్ 10: "ప్రజాస్వామ్యాన్ని కొరకై పనిచేయని ఏ ప్రభుత్వమూ ప్రజలధాటిని ఎదుర్కొనలేక కూలిపోతుంది" అని నిన్న ఇచ్చట జరిగిన బహిరంగసభలో టి వి యస్ చలపతిరావుగారు చెప్పారు

పౌరసంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన ఈ సభకు జె లక్ష్మీనారాయణ (బి ఏ యల్ యల్ బి) గారు అధ్యక్షత వహించారు ఈ సభకు దాదాపు 5000 మంది ప్రజలు వచ్చారు చలపతిరావుగారింకా ఇలా అన్నారు. "ప్రజలనుండి వసూలు చేయబడే పన్నులు సక్రమంగా ఉపయోగపడుటకై పురసేవక సంఘములుండటం అవసరం నిజానికి పురపాలకసంఘములధ్యేయం ఇదే ఈ ప్రజాహిత ధ్యేయానికి అడ్డంకి కల్పిస్తూ, నామినేషన్ల పద్ధతిని అవలంబించడం అభివృద్ధిని అరికట్టడమే వరంగల్ నగర జనాభాకుతగినంత ప్రాతినిధ్యం లేదంటూండగా, ఈ నామినేషన్ల పద్ధతి ఏమిటో అర్థంకాకుండా వున్నది.

ప్రజాస్వామిక ఎన్నికలలో నామినేషన్ల పద్ధతి, ఇందులో అధికారుల నిరికించడం చాలావిచిత్రం ఇటువంటి చెత్తబాగుల చట్టాలన్నీ రద్దు అయ్యేవరకూ ప్రజలు విశ్రమించరాదు"

తరువాత ఆయన మునిసిపల్ కమిటీల కనీస విధులనుగూర్చి ముచ్చటించారు

తర్వాత సికింద్రాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి ఈశ్వరీ బాయి మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తీవ్రంగా విమర్శించారు

వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, నామినేషన పద్ధతిని విమర్శించారు "ఆంధ్రులు, తెలంగాణావాసులు ఒక్కటై విశాలాంధ్ర ఉద్యమం సాగించాలనీ, మన ఐక్యత పాడుకుండా చేయాలనుకొనే భూస్వాములు, పెట్టుబడిదారుల మాటలకు లోనుకావద్దనీ ఆయన హెచ్చరించారు ముల్కీ-గైర్ ముల్కీ ఉద్యమం తీసినవారు గైర్ ముల్కీ వస్తువులను బహిష్కరిస్తున్నారాకి వేలకొలది చేనేత పారిశ్రామికులు తమ వృత్తి నిరాదరింప బడుతున్నందున నిరుద్యోగులసమూహంగా విదేశీ కంపెనీల, గైర్ ముల్కీ కంపెనీల గుడ్డలను ధరించే వారికి ముల్కీ ఉద్యమంతోనే అధికారం లేదన్నారు. ముల్కీ సమస్యపై వావిలాలవారు మాటాడుతున్నప్పుడు సభలో కొంచెం కలవరం ఆరంభమై క్రమంగా తీవ్రమైంది ప్రజలలోనుండి వచ్చిన కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరం ఇవ్వ ప్రయత్నించిన పిమ్మట తమ ఉపన్యాసాన్ని గోపాలకృష్ణయ్యగారు ముగించారు

తీర్మానాలు

మధ్యాహ్నం తిరిగి పౌరసంఘ కార్యకర్తల సమావేశం జరిగింది లక్ష్మీనారాయణగారు అధ్యక్షత వహించారు. ఈ క్రింది తీర్మానములను చర్చానంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు

(1) హైద్రాబాద్ మున్సిపల్ కౌన్సిళ్లలో ప్రజాస్వామిక పరిపాలనకు వ్యతిరేకమైన నామినేషన్ల పద్ధతిని నిరసిస్తూ, మెజారిటీగా మార్చే ఈ విధానాన్ని రాబోయే శాసనసభ చర్చించి రద్దుచేయాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరుతున్నది

(2) హైద్రాబాద్ మున్సిపల్ కౌన్సిళ్లలో కలెక్టర్లకు ప్రమేయం కల్పించుకొనే అధికారాలివ్వడం నిరంకుశ విధానమనీ, ఎన్నికైన ఛేర్మన్లకు నిర్వహణాధికారాలు అప్పగింపబడాలనీ ఈ సమావేశం కోరుతున్నది

నగర పరిశుభ్రతను గూర్చిన మరొక తీర్మానం ఆమోదించబడింది ప్రజల కట్టుబాటుగా ఉన్న ఆయా వార్డులలోని కల్లు, సారా, మాంసపు దుకాణాలను ఎత్తివేయాలనీ, మున్సిపల్ అదాయం నుండి 12½ శాతం ఉద్యోగుల పేరట కేటాయించటంకన్న, అవసరమైన మొత్తాన్ని మాత్రమే కేటాయించాలనీ, స్థానిక విద్యుచ్ఛక్తి సరఫరా కార్యాలయాన్ని మున్సిపాలిటీపరం చేయాలనీ, ఆర్ టి డి, రైల్వేవారినుండి ఆదాయం రాబట్టుకొనే అవకాశం కావాలనీ, తేబడిన తీర్మానాలుకూడా ఆమోదింపబడ్డాయి

గుడిమల్ల రాజలింగంగారు తెచ్చిన ఈ క్రింది తీర్మానం కరతాళధ్వనుల మధ్య ఆమోదింపబడింది

"నగర మున్సిపల్ కార్యకలాపాలు, ఆఫీసుఫైళ్లు మొదలగునవన్నియు తెలుగులోనే జరుపబడాలి అని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరుతున్నది" (స్వ వి)

లంకకు అక్రమవలస

మదరాసు, నవంబరు 18 దక్షిణాది తీరములనుండి లంకకు అక్రమవలసను అరికట్టుటకు తీసుకొనవలసిన అదనపు చర్యలు గురించి పరిశీలించుటకు నవంబరు 17 తేదీన మదరాసులో కేంద్ర రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు సమావేశమౌతారు ఈ సమావేశంలో పాల్గొనే నిమిత్తం సింహళంలోని భారత హైకమిషనర్ శ్రీ ఆర్ టి చారి ఆదివారం ఇక్కడికి రానున్నారు.

సింహళ భారతీయుల పౌరహక్కుల చట్టసవరణ

ప్రధాని సేనానాయకే ప్రవేశపెట్టిన బిల్లుకు ప్రజాసభ ఆమోదం: ప్రతిపక్ష నిష్క్రమణ

కొలంబో, నవంబరు 18. 1949 సం॥పు సింహళ భారతీయుల, పాకిస్థానీల పౌరసత్వ చట్టమును సవరించే బిల్లును నేడు సింహళ ప్రజాప్రతినిధి సభవారు 59-14 వోట్లతో ఆమోదించారు పౌరసత్వానికి దరఖాస్తు పెట్టిన వాని భార్యా పిల్లలు 7 సం॥ములపాటు నిరంతరంగా ఆతనితో కలిసివుంటేనే గాని ఆతడు పౌరుడు కావడానికి వీలు లేదని బిల్లు నిర్వచించి భారతీయుల పౌరసత్వ హక్కును మరింత సంకుచితం చేస్తున్నది

ఈ బిల్లును చట్టంగా చేసి భారత ప్రభుత్వముఖంమీద కొట్టవద్దని, ఈ బిల్లునుగూర్చి సభ స్థాయిసంఘ మొకటి విచారణ చేయాలని, అంతవరకు బిల్లు పై కమిటీ విచారణ ఆపు చేయాలని కమ్యూనిస్టు సభ్యుడు పీటర్ కూమేమన్ చేసిన ప్రతిపాదనమును సభవారు నిరాకరించగా లంకా స్వాతంత్ర్యపక్షమునకు చెందిన బర్నార్డు అలువిహీ తప్ప తక్కిన ప్రతిపక్ష వర్గ సభ్యులందరు సభ నుండి వెడలిపోయారు.

భారత పౌరులుకాని భారతీయులను భారతప్రభుత్వం స్వీకరించ సిద్ధంగావుంటే సింహళప్రభుత్వం భారతీయులను పంపివేయ సిద్ధంగా వున్నదని ప్రధాని సేనానాయకే చర్చ సమయమున అన్నారు. "ప్రస్తుత ప్రపంచ మహాపురుషులలో పండిత నెహ్రూ ఒక్కరిని నేను భావిస్తున్నాను వినా, ఈ బిల్లును, ఆయన వాంఛలకు విరుద్ధంగా, ఆమోదిస్తున్నాను ఇలా చేయడం ఆయనయెడల అగౌరవంచూపడంకాదు నేను భారత ప్రధానిని కలుసుకోవాలని కొందరు సూచించారు ఈ సూచన నాకు పరమసమ్మతమే ప్రధానమంత్రుల సభి ఈ మాసంలో జరగడానికి నిర్ణయం కాకపోయినట్లయితే నేను ఆయనను సంతోషపూర్వకంగా కలుసుకొని వుండేవాణ్ణి

కమ్యూనిస్టుసభ్యుని ప్రార్థన

నిన్న ప్రధానినెహ్రూ భారత పార్లమెంటులో ప్రకటనచేసి వుండటంవల్ల బిల్లు కమిటీదశను అపుచేయాలని కమ్యూనిస్టు సభ్యుడు పీటరమన్ చేసిన ప్రార్థనను సభ నాయకుడు నిరాకరించాడు సింహళమాజీ ప్రధానికిన్ని నెహ్రూకున్ను మధ్య జరిగివుండిన వప్పందానికి ఈ సవరణ విరుద్ధమని నిన్న నెహ్రూ పార్లమెంటులో ప్రకటించారని కమ్యూనిస్టుసభ్యుడు అన్నాడు ఇట్టి సూచనను శ్రీ సుందరలింగంగారు చేయగా సవరణబిల్లును ప్రతిపాదిస్తామని సేనానాయకే ప్రతిపక్షవర్గం వారికి తెలిపివున్నందున బిల్లువిచారణ ఆపుచేయ వీలులేదని పర్జాన్ కొట్టేలా అన్నారు

సుందరలింగం సవాలు

రెండవపాఠం సమయమున శ్రీ సుందరలింగంగారు మాట్లాడుతూ ఇలా అన్నారు: దరఖాస్తుదారు భార్య, మైనరుపిల్లలు దరఖాస్తుదారుతో నిరంతరం 7 సంవత్సరాలు కలిసివుంటేనే గాని ఆతనికి పౌరసత్వహక్కు వుండదని చటంలో లేదు ఇలా నిరంతరంగా 7 ఏండ్లు కలిసివున్నట్లు దరఖాస్తుదారు రుజువు చేయాలని భారతదేశానికిన్నీ సింహళానికిన్నీ సంప్రదింపులు ప్రారంభమైన మొదటి రోజులలో ఊహించబడింది కాని ఈ సరళను సింహళ ప్రభుత్వం వారి చట్టం అంత్యం నివేదికనుండి వదలివేశారు ఈ ఏజేండ్లు దరఖాస్తుదారు తన భార్యాపిల్లలతో కలిసివుండాలని మాజీ ప్రధాని తలచివుండినట్లయితే చట్టం అంత్యం నివేదికనుండి, చట్టం నుండి ఈ సరళను ఆయన వదలివేసి వుండేవాడు కాడు అసలు చట్టానికి సంబంధించిన ప్రశ్నలను, యీ చట్టం చేయకపూర్వం వడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఒక అంతర్జాతీయసంస్థ ఎదుట వుంచాలని నేను ప్రధాని సేనానాయకేను సవాలు చేస్తున్నాను ప్రభుత్వం వారు న్యాయంగా వ్యవహరించగోరే టట్లయితే ఇప్పుడు ఉభయ ప్రభుత్వాలమధ్య నడుస్తున్న ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తి అయిందాక బిల్లును అపడానికి ఆక్షేపణ యేమివున్నది కోర్టువారు చెల్లదని నిర్ణయించిన క్లాజుల సవరణనైనా ప్రభుత్వం ఆపివుంచాల్సింది

నియోజిత భారత సభ్యుడు రాజీనామా యివ్వడట

ఈ సవరణ బిల్లు సమస్యకై నేను రాజీనామా యివ్వను అని నియోజిత భారత సభ్యుడు శ్రీ వైద్యలింగం సభవారికి తెలిపాడు 'బిల్లుకు నేను ప్రతికూలంగా వోటు చేస్తాను. బిల్లు చట్టమైతే నేను రాజీనామా యిస్తాను' అని గత మంగళవారంనాడు తాయన సభలో ప్రకటించాడు ఇప్పుడు రాజీనామా యిస్తే నా విధికి తప్పినవాడ నౌతాను అని ఆయన అన్నాడు.

సేనానాయకే సవరణబిల్లు ప్రతిపాదన

కొలంబో, నవంబరు 11: ఇండియా పాకిస్తాన్ దేశీయుల పౌరసత్వ చట్టాన్ని సవరించడానికి గాను సీలోను ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకే నేడు ఒక బిల్లును ప్రజాప్రతినిధి సభలో ప్రవేశపెట్టారు

పౌరసత్వం పొందడానికి సీలోనులో అట్టి వ్యక్తుల నివసించి వుండవలసిన కాలవర్తమాన్ని గూర్చి ఇండియా భావం ఏమిటని తాను అనుకున్నది ఆయన ఈ సందర్భంలో వివరించారు భారతప్రధాని నెహ్రూకు సీలోను ప్రభుత్వానికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల 1939 నుంచి ఒక వ్యక్తి, పెళ్లి చేసుకొని వున్నవాడైతే అతని భార్య పిల్లలుగూడా, అప్పటినుంచి ఇక్కడే నివసించి వుండివుండాలని అర్థం ఏర్పడుతున్నదనే నా అభిప్రాయం అయితే, నెహ్రూ ప్రభృతులు అట్టి అర్థం అందులో లేదని, తాను అట్టి అర్థంతో వ్రాయలేదని అంటే అవవచ్చు గాని సీలోను ప్రభుత్వం మాత్రం నేనుచెప్పిన వ్యాఖ్యానాన్నే అంగీకరిస్తున్నది అని ఆయన అన్నారు.

ఈఇండియన్ పౌరసత్వం విషయమై ఇప్పటికే ఎన్నో లాభాలు భారతీయులకు చేకూర్చివున్నామని ఇక ఇంతకన్నా దిగిరావడం సింహళీయులకు నష్టంగా పరిణమిస్తుందని గూడా శ్రీ డడ్లీ సేనానాయకే ఈసభ వారికి తెలియజెప్పారు 1942-45 మధ్య అంటే యుద్ధకాలంలో సీలోనవదలి వచ్చినవారికి పౌరసత్వాన్ని ప్రసాదించడంలో కనికరం వహించవలసిందని భారతప్రభుత్వం అర్థించింది ఆఅభ్యర్థననుగూడా సీలోను ప్రభుత్వం పాటింప నిశ్చయించుకొన్నది అని ఆయన వివరించారు.

లాయకొలీతాలూకు 500 ఎకరాల చెరకుతోట

సికిందరాబాదు, నవంబరు 12 హైదరాబాదు మాజీ ముఖ్యమంత్రి మీర్ లాయిక్ అలీగారి 500 ఎకరాల చెరకు తోటను తెలంగాణ సభకు అప్పగించవలసిందనీ, కార్మికులతరఫున సమాకార పద్ధతిని సభవారు దానిని స్వీకరింపగలరనీ, మామూలు పంటకు లోటులేకుండా పంపార్జన జవాబ్దారీ వహిస్తామనీ నిజాం పంచదార ఫ్యాక్టరీ మజ్దూర్ సభ అధ్యక్షులైన యస్ బి గిరిగారు ఇవాళ ప్రభుత్వాన్ని కోరారు.

తోట యజమాని మీర్ లాయిక్ అలీగారు 1950 లో తప్పించుకొని పారిపోయినతర్వాత ఈ తోటను కొందరు కీకులఆస్తి పరిరక్షణశాఖవారు తమ స్వాధీనం చేసుకొని, దాని పాలను కాంట్రాక్టర్లకు బహిరంగంగా వేలం వేస్తూ వస్తున్నారు ఇప్పటి కాంట్రాక్టు త్వరలోనే ముగిసిపోనున్నది ఈ తోటలో ఏటేటా 10,000 టన్నుల చెరకు ఉత్పత్తిఅవుతున్నది

పాత దొంగతనాల పట్టివేత

గద్వాల, నవంబరు 11 ఈ తాలూకాలోని పూడూరు గ్రామానికి చెందిన సంజీగాడు అనువాడు సుమారు నెల రోజుల క్రితం గ్రామంబయట తన గూండా జట్టుతో సహా అనంతాపురం గ్రామవాసి కోమటి కిష్టయ్య అనువాని నుండి సుమారు రూ 180 విలువ చేసేకొన్ని బట్టలు, ఒక రిస్టువాచీ అపహరించాడు

కర్నూలులోని ఒక గడియారాల రిపేరరు వద్ద యీ నాంగిలింపబడిన గడియారమూ, మరికొన్ని దోరీకాబడిన గుడ్డలూ, రూ 105 విలువల వస్తువులూ చిక్కినవని గద్వాల పోలీసు స్టేషన్‌లో అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది

యిటవల కొంతకాలం క్రితం (1-10-52న) గద్వాల వీధులలో వెలిగింపబడే మున్సిపాలిటీవారి ఫ్లోరోమాస్ లైట్లు గద్వాల వాసులు అబ్దుల్ సలాం మనెప్ప అనువారలు దొంగిలించి కర్నూలులో విక్రయించినట్లూ, ఆ వస్తువులను స్థానిక పోలీసు సబ్ ఇన్స్పెక్టరు కర్నూలులో పట్టుకొనినటూ, కని పెట్టి ఆ యిద్దరిని అరెస్టు చేసినట్లూ కూడ తెలిసింది

ఈ అసాంఘిక కష్టులు కర్నూలులో భద్రమైన ఆవాసాలు కల్పించుకొని యున్నట్లు అధికార వర్గాలవారు భావిస్తున్నారు

గజదొంగ పట్టివేత

హైదరాబాదు, నవంబరు 18 అనేక బందిపోటు దొంగతనాల సందర్భంలో పోలీసులు వెతుకులాడుతూ వుండిన వయిద్ అనే ఒక సుప్రసిద్ధ గజదొంగ నిన్నటిదినం నగరంలో అరెస్టయినాడు అతనివద్ద ఒక రివాల్వరుకూడ దొరికింది (స్వ వి)

సవరణ

14 వ తేదీ ఆంధ్రపత్రిక రెండవ పేజీ రెండవకాలం ఆంధ్రవిజ్ఞానసమితి తీర్మానంలో 100 కి 65 మంది ప్రత్యేక రాష్ట్రాన్నే "ఎదిరించగలరు" అను మాటలకుబదులు "బలపరచగలరు" అని అధ్యక్షులు చెప్పినటుల పాఠకులు చదువుకొన ప్రార్థన.

కార్మికులలో కార్మికులకు క్లోట్లాట

పలువురికి గాయాలు

హైదరాబాదు, నవంబరు 18 కార్మికులలోనే రెండువర్గాల వారికి (కోపలిస్టులు, కమ్యూనిస్టులు) జరిగిన కొట్లాటలో నేడు చార్ మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ పనివారు 18 మంది గాయపడ్డారు. కార్మికుల యూనియన్ తాలూకు ప్రస్తుత కార్యదర్శిని అభినందించే వారికీ, మాజీ కార్యదర్శిని అభినందించే వారికిమధ్య అసలు ఈజగడం ఆరంభమయింది నిన్న గూడ ఇలాటి కొట్లాట్ ఒకటి జరిగి అందులో 14 మంది ఖనివారు గాయపడ్డారు ప్రతి పక్ష వర్గంవారు తమ ఎదురు కక్షి ని ఎదుర్కొనడంలో రాళ్లూ, సైకిలు గొలుసులూ, టయర్లూ ఉపయోగించినట్లు తెలుస్తున్నది ఈ కొట్లాటపంగతి తెలియంగానే పోలీసులు అక్కడికి వెళ్లి శాంతిసెలకొల్పారు ఈ సందర్భంలో ఇంతవరకూ ఎలాటి అరెస్టులూ జరగలేదు (స్వ వి)

హైదరాబాదు కాంగ్రెసుకు పోటీలేని ఎన్నిక

సికిందరాబాదు, నవంబరు 18 హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలలో ముఖ్యమంత్రి రామకృష్ణరావు, ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులైన స్వామి రామానంద తీర్థరాములగార్లూ, ముగురు మంత్రులూ, మరి ఆరుగురూ పోటీలేకుండా ఎన్నికైనారు

హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు ఎన్నుకోవలసిన ప్రతినిధుల మొత్తం 186 ఇలా ఎన్నికైన ప్రతినిధులందరూ కలిసి వచ్చేనెలలో ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షునిని ఎన్నుకొంటారు ఈ ప్రతినిధుల ఎన్నికలు 17 వ తేదీలోపల పూర్తి అయిపోవాలి

బోధన్ పంచదార ఫ్యాక్టరీ మజ్దూరుసభ సంకల్పం

సికిందరాబాదు, నవంబరు 12 ఫ్యాక్టరీ యజమానులు తమ కోరికలను ఈనెల 22 తేదీలోగా తీర్చివారా సరే సరి, లేకుంటే, ఆతేదీ తర్వాత, ఎప్పుడు ఊ అంటే అప్పుడు కాలాపరితేని సమ్మెకట్టుకు సిద్ధంగా ఉండమని ఫ్యాక్టరీలో పని చేస్తున్న 15000 మంది పనివారినీ కోరుటకు బోధన్ పంచదార ఫ్యాక్టరీ మజ్దూర్ సభవారు గత వారం జరిగిన సర్వసభ్య సమావేశంలో నిశ్చయించారు ఈ పనివారు మొన్న 7 వ నాడు లాంఛన సమ్మె చేశారు

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్

మద్రాసు ఎసెంబ్లీ నియోజక వర్గంనుంచి ఎన్నికైన సభ్యులు

వాల్తేరు, నవంబరు 12. మద్రాసు ఎసెంబ్లీ నియోజకవర్గంనుంచి, ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్‌కు శ్రీమతి తమ్మాకోటమ్మరెడ్డి, శ్రీ యస్ వి రామారావు, శ్రీ బోజంకి గంగయ్య నాయుడుగారలు ఎన్నికైనారు వీరు సెనెట్ పునర్నిర్మాణం జరిగేవరకూ అనగా 1-10-58 వరకూ మోనేటుసభ్యులుగా వుంటారు

మదరాసు విశ్వవిద్యాలయం పరీక్షా ఫలితాలు

మదరాసు, నవంబరు 13 1952 సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరిగిన మదరాసు విశ్వవిద్యాలయం వారి పరీక్షాఫలితములు నవంబరు 15. తేదీన ప్రకటిస్తారు

బి ఏ ఆనర్సు ప్రిలిమినరీ, బి.

షాపులచట్టక్రిందమినహాయింపు

మదరాసు, నవంబరు 18 మదరాసులో విరక్తరాస్యులు నడిపే తుచకర్మశాలలు మదరాసు షాపుల చట్టం సెక్షను 47 క్రిందమినహాయించారు.

మదరాసు రేసులు
1952-53
నవంబరు సమావేశము
ఆదివారము - 16 నవంబరు 1952
ఆదివారము - 23 నవంబరు 1952
"రేస్ క్లబ్" కప్పు,

మద్రాసు ప్రభుత్వము, ఎలెక్ట్రిసిటీ శాఖ

టెండరు నోటీసు

1. నీలు వేసిన కవర్లపై, విజయవాడ పవర్ హౌస్ ఎక్స్టెన్షన్సులో వాటర్ కూలింగ్ పొండ్ నెం. 1 కట్టుటకు - స్పెసిఫికేషన్ నెం. టి యల్. సి 8" అనియు, టెండరు పేరున్నూ, కోటు చేయబడిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీరు, టి యల్. సి (వార్తు) సర్కిల్ వారు వాల్తేరు (R S) నెం 5/110 డాబా గార్డెన్సులోని తమ ఆఫీసు నందు 1952 డిసెంబరు 15-వ తేదీ మధ్యాహ్నము 3 గంటల వరకు, అంగీకరింతురు.

2. టెండరు నోటీసు, షెడ్యూల్తో గల స్పెసిఫికేషన్ నెం టి యల్. సి 8 కాపీలు సూపరింటెండింగు ఇంజనీరు టి యల్. సి (వార్తు) సర్కిల్ వాల్తేరు వారికి దరఖాస్తుచేసి పొందవచ్చును దరఖాస్తు వెంట, ఫారము ఖరీదు క్రింద రు 1-0-0 (ఒకరూపాయి మాత్రము మాత్రం - సేల్సు టాక్సుతోకూడా చేరిన మొత్తము) - తో మొత్తము వాప్సు చేయబడదు - యే ప్రభుత్వపు ఖజానా లో గాని, లేక రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోని యే శాఖలో గాని "P. W. III— Other Remittances - Receipts on account of the superintending Engineer, T L.C (North) Daba Gardens, Waltair R S. Miscellaneous - state Madras - Sale of Specification" అను హెడ్డింగు క్రింద కెల్లించి, పదరు పొమ్ము తాలూకు చలానను దరఖాస్తు వెంట జాతులు చేయవలెను.

ఇందుకు భంధించిన ప్లానులు సూపరింటెండింగు ఇంజనీరు, టి యల్ సి (వార్తు) సర్కిల్, మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టి యల్ సి డివిజన్, ఏలూరు, వారి ఆఫీసులవద్ద ఆఫీసుపని చేయు దినములలో ఉ॥ 11 గంటలు మొదలు సా॥ 5 గంటలలోగా చూసివచ్చును

3 డిపార్టు మెంటువారి ఫారములోను, నిర్ణయించిన తేదీలోగాను, పంపని టెండర్లు నిరాకరింపబడును

4 యే ఒక టెండరును గాని లేక అన్ని టెండర్లను గాని కారణములు తెలుపకనే నిరాకరించు హక్కు సూపరింటెండింగు ఇంజనీరు గారికి గలదు మరియు టెండరు ప్రకారం కట్టబడిన ధనిని ఇద్దరు తేక అనేక కంట్రాక్టర్లకు పంచి యిచ్చు అధికారమున్ను సూపరింటెండింగు ఇంజనీరు గారు రిజర్వు చేసికొనియున్నారు

టి. కృష్ణస్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు,
టి యల్. సి (వార్తు) సర్కిల్,
వాల్తేరు ఆర్ యస్ 6-11-1952

జై హిందీ క్రాస్‌వర్డు
నం 2, ఇగ్వప్పా వీధి,
మద్రాసు-2
74, పోటీ సరియైన జవాబు
1 1 1 1 2 1 1 1 1 2 1

స్టర్లింగ్ ప్రాంతంతో భారతదేశం సంబంధం

ప్రజాసభలో ఆర్థికమంత్రి దేశముఖ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13 "1951 సం॥ములో స్టర్లింగ్ ప్రాంతమునుండి బ్రిటన్ పొందిన లాభం, కంటికగ పడనిది, 848 కోట్ల రూపాయిలు, భారతదేశమునుండి బ్రిటన్ పొందిన లాభము 8 కోట్లు" అని ఆర్థిక శాఖ మంత్రి శ్రీ సి డి దేశముఖ్ నేడు ప్రజా సభలో ప్రకటించారు

శ్రీ కె సుబ్రహ్మణ్యంగారు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఇలా అన్నారు, "భారతదేశము, ఇతర దేశాలు స్టర్లింగు ప్రాంతంలో వుండడంవల్ల బ్రిటన్‌కు యెంతలాభం చేకూరుతున్నదో చెప్పడం సాధ్యంకాదు కాని బ్రిటన్‌కు కంటి కగపడని లాభం ఎంతవస్తున్నది అని అడగడం సభ్యుని ఉద్దేశ్యమైతే, అనగా నాకారవాణా ఛార్జీలు, భీమా మున్నగు సర్వీసులు, ద్రవ్యం పంపడాలు మున్నగు మార్గాల ద్వారా బ్రిటన్‌కు యెంతలాభం చేకూరుతున్నదని అడగడం సభ్యుని ఉద్దేశ్యమైతే యిట్టి లాభాలు 1951 సంవత్సరములో 848 కోట్లరూపాయలు భారతదేశమునుండి బ్రిటన్ 8 కోట్ల రూపాయిలు లాభం పొందింది

స్టర్లింగ్ ప్రాంతంలో వుండడం వల్ల భారతదేశానికి ఈ క్రింది లాభాలు వున్నాయి (1) స్టర్లింగ్‌కు చాలా దేశాలవారు చెలామణిగా ఉపయోగిస్తూ వుండడంవల్ల భారతదేశం అనేక దేశాలతో వ్యాపారం చేయడానికి, సాధ్యమైనంత యెక్కువ వ్యాపారం చేయడానికి వీలవుతుంది (2) ఇతర దేశాలతో వాణిజ్యం చేసేటప్పుడు ఒక్కొక్కరి మనం యితర దేశాలకు హెచ్చుగా ద్రవ్యం చెల్లించాల్సి వుంటూందిగనుక అప్పుడు స్టర్లింగ్ ప్రాంతం గారు రిజర్వును డాలరు రిజర్వును ఉపయోగించుకొని సర్దుబాటు చేసుకోవచ్చు"

భారతదేశం స్టర్లింగ్ ప్రాంతము నుండి వైదొలగే విషయం యిటీవల లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ ఆర్థిక శాఖ మంత్రులసంభాషణలలో చర్చకు రాలేదని, ఈ మధ్యాంతమున లండనులో జరుగనున్న కామన్‌వెల్త్ ప్రధానమంత్రులలో చర్చకువచ్చే అవకాశం వున్నట్లు కనిపించుచుదని సుబ్రహ్మణ్యంగారి అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ దేశముఖ్ గారు తెలిపారు

ద్రవ్యసహాయం చేసే సూచన రష్యానుంచి రాలేదు

భారతదేశ ఆర్థికాభివృద్ధి కార్యక్రమానకు సహాయం చేసే సూచన రష్యా నుండి రాలేదని మరొక ప్రశ్నకు సమాధానంగా దేశముఖ్ అన్నారు

ప్ర - ఐక్యరాజ్యసమితి పరస్పర సహాయనిధికి రష్యా యేమైనా ద్రవ్యం చెల్లిస్తున్నదా?

సమాధానం - మాకు తెలిసినంతవరకు ఐక్యరాజ్యసమితి యే సహాయకార్యక్రమమునకూ రష్యాద్రవ్యం చెల్లించడంలేదు

పంచవర్ష అభివృద్ధి ప్రణాళికకు నార్వే సహాయం విషయమై ప్రశ్నింపగా దేశముఖ్ గారు ఇలా సమాధానమిచ్చారు: ఏ ప్రాజెక్టులపై నార్వే సహాయాన్ని ఖర్చుపెట్టాలనే విషయాన్ని నిర్ణయించడానికి త్వరలో నార్వేజియన్ రాయబారవర్గము, భారత ప్రభుత్వము, ప్లానింగ్ కమిషనుల ముగ్గు యింకా చర్చలు జరుపుతాయి నార్వే రాయబార వర్గమువారు హిమాచల ప్రదేశమును తిరువాన్‌కూరు - కొచ్చిన్‌ను దర్శించి వారికి సూచింపబడిన అభివృద్ధి పథకాలను పరిశీలించారు"

బెంగాలులో నూనెగనులకై అన్వేషణ

స్టాండర్డు వాక్యుమ్ ఆయిల్ కంపెనీ చేసిన సర్వేవల్ల బెంగాలులో నూనె కొరకు అవకాశం వున్నట్లు కనిపిస్తున్నదని ప్రకృతి సంపద, శాస్త్రీయ పరిశోధనశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కేశవదేవ మాలవ్యా గారు ప్రజాసభి వారికి తెలియజేశారు

ఇంకా సర్వే, పరిశోధన జరిగితేనే గాని యేమీ చెప్పడానికి వీలులేదని, ఈ కార్యక్రమమును సాగించడానికి కంపెనీవారు సూచనలు చేశారని, ఈ సూచనలు ప్రభుత్వ విచారణలో వున్నవని మాలవ్యాగారు అన్నారు

తూర్పు బెంగాలులో 10,000 ఆకలి మరణాలు

ఆహారశాఖపై తూ. బెంగాలు అసెంబ్లీలో తీవ్రవిమర్శలు

కరాచీ, నవంబరు 12 తూర్పు బెంగాలువందలి భూ ల్నా జిల్లా లో క్షుద్బాధవల్ల 10,000 మరణించారు తూ బెంగాలువందలి ఇతర ప్రదేశాలలో జనము వేలు తిండిలేక మలమల మాడుతున్నారు' అని తూ. బెంగాలు ప్రతినిధి శ్రీ కామినీకుమారదత్తా నేడు పాకిస్తాన్ పార్లమెంటులో ఒక వివరాలు తీర్మానంపై ప్రసంగిస్తూ ప్రకటించారు. పాకిస్తాన్ ఆహార పరిస్థితిని చర్చించడానికి ఆజాద్ పాకిస్తాన్ పార్టీ సభ్యుడు సర్దార్ షౌకత్ హయత్ ఖాను నేడు పార్లమెంటు శీతకాలసమావేశ ప్రారంభ దినమున ఈ విరామ తీర్మానం ప్రతిపాదించాడు చాలామంది సభ్యులు పాకిస్తాన్ ఆహార శాఖను తీవ్రంగా విమర్శించారు ఆ హారశాఖ అక్రిద్ధమార్గమునుపట్టి నడుస్తున్నదని ఆహార ధాన్యాల ధరలు ఆకాశం అంటుతున్నవనీ, క్షుద్బాధచేత ప్రజలు మలమలమాడే స్థితి వచ్చేటట్లు వున్నదని సర్దార్ షౌకత్ హయత్ ఖాను అన్నాడు

నోటు లేకుండా చర్చముగిసింది సభ రేపటివరకు వాయిదా పడింది

మృతపక్షమైన ముస్లిం లీగు

లాహోరు నవంబరు 11 ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, బంధుప్రీతి వెల్లివిరిసి వున్నదని జిన్నా ఆవామీ లీగు నాయకుడు ఎచ్. ఎస్ సుహర్వర్దీ ముల్తాన్‌లో ఉపన్యసిస్తూ ప్రకటించాడు దుష్పరిపాలనవల్ల దేశానికి తీరని హాని కలిగింది ఇప్పుడుమృత పక్షంగా వున్న ముస్లింలీగు ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ జాలకపోయింది' అని సుహర్వర్దీ అన్నాడు

ముస్లిమ్‌లీగు దుష్పరిపాలనవల్ల మిగులు దేశమైన పాకిస్తాను ఆహార ధాన్యాలకై అమెరికా టాక్సీలను యాచించవలసి వచ్చిందనీ పాకిస్తాన్ ఎసెంబ్లీలో ప్రతిపక్షవర్గనాయకుడు హుండోటువాబు తన ఉపన్యాసంలో చెప్పాడు

జర్మనీ విభజనను ఇండియాగుర్తించలేదు

పార్లమెంటులో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13 "భారత ప్రభుత్వం'జర్మనీ ఏకీకరణకై ఎదురు చూస్తున్నది అందువల్ల దానికి విధాతం కలిగించే చర్యలను వేటినీ తీసుకోదు" అని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో శ్రీ శ్యామ ముఖర్జీ గారి ప్రశ్నకు జవాబిస్తూ పల్లడించాడు ఎల్బేను జర్మన్ ప్రభుత్వాన్ని గుర్తించిన విషయమై ఆయన ఈ విధంగా తెలియజేశారు.

"పశ్చిమ జర్మనీతో ఆర్థిక సంబంధాలు ఎక్కువగా ఉన్నందువల్ల, మిత్రరాజ్యాల ఆక్రమణ కాలంలో ఉన్న ఏర్పాట్లనే పాడిగిం చవలసివచ్చింది ఇప్పుడు తూర్పు జర్మనీని కూడ గుర్తించటం జరిగితే జర్మనీ విభజనను ఇండియా అంగీకరించినదన్న ఊహకు అవకాశం ఏర్పడుతుంది"

దక్షిణాఫ్రికా పార్లమెంటు న్యాయస్థానం

రాజ్యాంగ విరుద్ధమని సుప్రీమ్‌కోర్టు తీర్పు

బ్లూంఫాన్‌టేన్, నవంబరు 18 దక్షిణ ఆఫ్రికాలో పార్లమెంటు న్యాయస్థానాన్ని నేలకోల్పు తూ మలాన్ ప్రభుత్వం చేసిన శాసనం రాజ్యాంగ విరుద్ధమని, అది ఎంతి మాత్రం చెల్లదని డా॥ ఆ॥ సుప్రీం కోర్టు తాలూకు అప్పీలేటుకోర్టువారు తీర్పు చెప్పారు.

ముందుకేప్ రాష్ట్రంకోర్టు ఇట్టి తీర్పును ఇచ్చింది, ఈ తీర్పును వివాదిస్తూ ప్రభుత్వం అప్పీలేటుకోర్టుకు ఒక వ్యాజ్యాన్ని దాఖలు చేసుకున్నది ఇవ్వాళ్లి ఈ న్యాయస్థానం ప్రభుత్వం వ్యాజ్యాన్ని కొట్టివేసింది

సాలజార్ చిత్రాలు

గోవామేజస్ట్రేట్లకు ఉత్తర్వు

బొంబాయి, నవంబరు 12 పోర్చుగల్ ప్రధాని సాలజార్ బొమ్మలు గోవాలో అన్ని దుకాణాలలోను ప్రేక్షకుడ కట్టబడేటట్లు చూడవలసిందని గోవాలోని పోర్చుగీసు ప్రభుత్వం మేజస్ట్రేట్లు అందరకు ఉత్తర్వు చేసింది

అంతేగాక మహాత్మాగాంధీ, పండిత నెహ్రూల మొదలైన భారతీయనాయకుల బొమ్మలను పటాలను అన్ని చోట్లనుండి తొలగించవలసిందిగా కూడా ఈ ఉత్తర్వులలో ఆ ప్రభుత్వం పేర్కొన్నది

ఈ మధ్యనే చినభోనే అనే ఒక పోర్చుగీసు స్థావరంలో ఒక హోటలు మీద పోలీసులు దాడి చేసి అచ్చట వున్న నెహ్రూపటాన్ని తునియలు చేసివేశారు భారతీయ నాయకుల బొమ్మలను గోడలకు తగిలించడం పనికిరాదని పోలీసులు ఆ హోటలు యజమానికి ఉత్తర్వులు జారీచేసినట్లు తెలుస్తున్నది.

కొరియాలో సమితి సేనలదే పైచెయ్యి

అష్టమ దళ సేనాని ఫ్లీట్ ప్రకటన

టోకియో, నవంబరు 11: కొరియాలో ఇటీవల ఐక్యరాజ్య సైన్యాలదే పైచెయ్యిగా వుందనీ, కొన్నిచోట్ల, కమ్యూనిస్టు సైన్యాల స్థితి కొంత రొచ్చుగా వున్నా, వారిధైర్యస్థయిన్యాలు మాత్రం చలించినట్లు కనపడదనీ, అష్టమ సేనాని జనరల్ జేమ్స్ వాన్ ఫ్లీట్ ఈ వేళ యిక్కడ ప్రకటించారు.

అష్టమ సైన్యం ఈయుద్ధంవల్ల కాళులేరి బాగా పదనుకు వచ్చిందనీ, కమ్యూనిస్టు సైన్యాలు ఐక్యరాజ్య సైన్యాల చేతిలో జీర్ణశీర్ణమైపోయాయనీ ఆయన అన్నారు ఇటీవల దక్షిణకొరియన్ సైనికులతో 2 కొత్త డివిజన్లు, 6 కొత్త పదాతి రెజిమెంటులు నిర్మించబడ్డాయనీ, ఇవి త్వరలో పోయుద్ధరంగానికి పంపబడగలవనీ,ఆయన వెల్లడించారు

ఇప్పుడు నిర్మించిన 12 డివిజనులు కాక యింకా మరికొన్ని దక్షిణ కొరియన్ పటాలాలను నిర్మించాలని అమెరికన్ ప్రభుత్వంవుద్దేశిస్తున్నదనిహూడా ఆయన తెలియజేశారు. ఇంకో 8 నెలల్లో వాన్‌ఫ్లీట్ రిటైరుకాబోతున్నట్లుగా ఈ మధ్య ఒక వదంతి పుట్టింది ఈ వదంతినిగూర్చి ఆయన్ను ప్రశ్నించగా, దీని నిజానిజాలు తనకు ఏమీ తెలియవనీ, ప్రభుత్వం తనను రిటైరు కమ్మంటే తను కాదనలేనివుంటుందనీ ఆయన అన్నారు

దక్షిణ కొరియన్లకు అధునాతన ఆయుధాలను ప్రయోగించడం ఎలాగో తెలియదనీ, ఇంగులో వారు నైపుణ్యంగడించడానికి చాలాకాలం పడుతుందనీ, వాన్ ఫ్లీట్ తనతో అన్నట్లు లెఫ్టినెంట్ కర్నల్ మెల్విన్ ప్రకటించాడు ఈ ప్రకటన అధికారులలో పాలా కలవరం కల్గించింది కొరియాలో యుద్ధ నిర్వహణంఅంతా దక్షిణ కొరియన్లమీద పెట్టి, అమెరికన్ సైన్యాలను క్రమంగా తగ్గించివేయవచ్చునని వాన్‌ఫ్లీట్ తనకు వ్రాసినట్లుగా జనరల్ ఐసెన్‌హోవర్ ఎన్నికల ప్రచారం సందర్భంలో ప్రకటించాడు

ఈవేళ అంకర్ పర్వతానికి దక్షిణంగా 3 మైళ్లలో ఉత్తర కొరియన్లు జరిపిన దాడిని ఐక్యరాజ్యసమితి దళాలు తిరగకొట్టినట్లు అధికారికత్యా ప్రకటించబడింది ఇతర రంగాలలో 750 మంది ప్రతి పక్షులు తుడి గాత్రులు అయినట్లు ప్రకటించబడింది

సేవోల్ నుంచి పూసాన్‌కు పోయే రైలు మార్గాన్ని పాకాయుజాన్‌కు ఉత్తరంగా 20 మైళ్ళ దూరంలో గొరిల్లాలు విచ్ఛేదం చేసినట్లున్నదనీ, గొరిల్లాలతో పోరాడిన ఒక రైల్వే పోలీసు గాయపడ్డట్టు తెలుస్తున్నది.

జగత్యాలలో అఖండ సూత్రయజ్ఞము

జగత్యాల, నవంబరు 5: ఇచ్చట శ్రీరామమందిరంలో కొలదికాలమున శ్రీ విశ్వనాథశాస్త్రి గారి ద్వారా అఖండ సూత్రయజ్ఞము ఏడుదినములు జరుగునని తెలియుచున్నది ఆ సందర్భములో ప్రతిదినము రుద్రస్వాహాకారాలు, విష్ణుస్వాహాకారాలు, సామ్రాజ్య పట్టాభిషేకము జరుగును ఏడుదినములు అన్నదానము కూడ జరుగగలదు.

రాష్ట్రవార్తలు

కర్నూలు

డిటస్టెక్ వ్యతిరేకదినము శ్రీ కోటి రెడ్డిగారి అధ్యక్షతను జరిగినది జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడగు శ్రీ ఎ రామచంద్రారెడ్డి, కార్యదర్శి యగు ఎ సి తిప్పారెడ్డి, వెంకటరమణమూర్తి, సాంబమూర్తి, మొదలగు విద్యార్థులు మాట్లాడగా హైస్కూళ్లలోని కాలేజీలలోను విద్యార్థులను డిటైన్ చేయడం విద్యాభివృద్ధికి ఆటంకపరంచడమేకాక, దీనిని అమలుపరచరాదని తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడెను.

తిరుపతి

నవ 27 వ తేదీ సాయంకాలము శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారి ఆధిపత్యమున సభ జరిగినది

శ్రీ హెచ్ దేవదాసం (సీనియరు తెనుగుపండితులు బద్వేలిబోర్డు హైస్కూలు) గారు శ్రీ కృష్ణదేవరాయ (గంథమండలియొక్క పురోభివృద్ధిని గురించి, ఆ మండలియొక్క ఆశయములను వివరించారు.

చిత్తూరుజిల్లాలో ఆ మండలి విషయమై పనిచేయు నిమిత్తము ఆర్ ఎం రత్నంగారిని శ్రీ చెబ్రోలు సుబ్రహ్మణ్యశిర్మగారిని సంయుక్త కార్యదర్శులుగా సభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడమయినది.

కీలారుపల్లె

గ్రామ రైతుసంఘ అధ్వర్యాన యీనెల 8 వ తేదీన బహిరంగసభ జరుపబడింది తాలూకాప్రోగ్రెసివ్ గ్రూపు అధ్యక్షుడు డా॥ శ్రీ నివాసులు హాయుడుగారు సభలో ప్రసంగిస్తూ, గంజికేంద్రాలలో, గంజి తయారు చేయడంలో, గంజి పంచడంలో నూచాలా అక్రమాలు జరుగుతున్నవని, ప్రజలంతా ఏకమై వీటిని అరికట్టాలని అన్నారు రాయలసీమ ఔమనివారణకు విదేశాలనుండి వచ్చిన సహాయాన్ని పంచడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని విమర్శించారు

గంజికేంద్ర నిర్వహణలో కమిటీ వారి చర్యలను నిరసిస్తూ, వీదలందరికి గంజి లభించేట్లు చేయాలని తీర్మానం చేశారు పత్యేకమే ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలని మరో తీర్మానం చేశారు కె పాండుగంగరావు, రైతుసంఘాల రైతుల హక్కులకోసం ఏ విధంగా కృషి చేస్తున్నదీ చెప్పారు

అనంతపురం

ఈజిల్లా ఆదిఆంధ్రసంఘ సభ్యులు గత 31 వ తేదీన, ధర్మవరం చిన్నకాళప్పగారి అధ్యక్షతన సమావేశమై, సంఘ సూత్రన కార్యవర్గమునకు యీ దిగువవారిని ఎన్నుకొన్నారు అధ్యక్షులు కె కాంతప్ప, ఉపాధ్యక్షులు ఎస్ పిలులేను, ప్రధానకార్యదర్శి శివశంకరం, సహాయకార్యదర్శి జి వెంకట్రాం, కోశాధిపతి మాఒబులేశు

జిల్లాలోని శివాయిజా భూములను భూస్వాముల ఆక్రమణనుండి తొలగించి భూములు లేని వీదలకు యివ్వవలెనని, విద్యావిషయములో నే కాక, ఉద్యోగములిచ్చుటలో గూడా ప్రభుత్వము హరిజనులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపవలెనని, హైస్కూలుగల ప్రతి ఊళ్ళోనూ, ఒక హరిజనవసతిగృహాలు ఏర్పాటుచేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలుచేశారు

తాడిపత్రి

ఈ పట్టణ సహకారసంఘములు సంయుక్తయాజమాన్యమున, అంతర్జాతీయ సహకారదినోత్సవము జరుపబడినది. మునిసిపల్ కమిషనరు జనాబ్ పయ్యాడ్ అహమ్మద్ అధ్యక్షతవహించారు యం. డిమహబూబ్, నరసింహాచార్యులు, కర్నాటిరంగయ్యశెట్టి, (మాజీ చైర్మన్) యస్ పి సుబ్బారావుగారలు, సహకార సిద్ధాంత ప్రాముఖ్యాన్ని వివరపరుస్తు ప్రసంగించారు.

తెనాలి

ఆంధ్రరాష్ట్ర జె మా క్రట్ స్టూడెంట్స్ యూనియన్ కార్యకర్తల సమావేశం, యీ 4 వ తేదీన టి సత్యనారాయణగారి అధ్యక్షతన తెనాలిలో జరిగింది డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ విద్యార్థుల సంతకాలతో, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపడానికి తీర్మానించారు. జిల్లా రాష్ట్ర విద్యాధికారులవద్దకు, విద్యామంత్రి, ముఖ్యమంత్రులవద్దకు, విద్యార్థి ప్రతినిధుల రాయబారం పంపుటకు ప్రతిచోటా సభలు, సమావేశాలు, ఉరేగింపులు జరుపుటకు రాష్ట్రవ్యాప్తంగా, 20 వ తేదీన డిటెన్షన్ వ్యతిరేక దినోత్సవం జరుటకు నిశ్చయించారు.

రాయల్‌పేట

అక్టోబరు 30 వ తేదీతో ఆఖరు అయిన కృషికార్ లోక్ పార్టీవారి "భారతీ గంజికేంద్రం"లో ఆరాడు అందరికీ పొయినం పంచారు రాయల్ పేట ఫిర్కా రైతులందరూ తమను పనులు లేనికాలంలో దయతో ఆదరించి నందుకు శ్రీమతి భారతీదేవి రంగాగారికి రెండు కేజీల సంతికాలతో ఒక కృతజ్ఞతాపత్రాన్ని జిల్లా కృషికార్ లోక్ పార్టీ కార్యదర్శి యం, గంజికేంద్ర నిర్వహణాధికారియు అగు శ్రీ టి. కె రాజన్‌గారిద్వారా సమర్పించుకున్నారు

ఈ గంజికేంద్రంలో దాదాపు 546 కుటుంబాలకు (రెండు వేల మూడు వందల జనాభాకు) గంజి పంచారు 31 గ్రామాలు గంజికి హాజరైనాయి యితర గంజికేంద్రాల్లో గంజి త్రాగువారిని మినహాయించి మిగిలిన అందరికీ పోశారు

సుళ్లూరుపేట

ఈ గ్రామ రిక్రియేషన్ క్లబ్బు ద్వితీయ వార్షికోత్సవము కావలి కళాశాల ప్రిన్సిపాలు యం. రామానుజులు గారి అధ్యక్షతన 26 సాయంకాలము 6 గంటలకు సూళ్లూరుపేట హైస్కూలు భవనమున జరిగినది

శ్రీ పార్లమెంటేశ్వర రావుగారు "పేట క్లబ్బులు" అను విషయాన్ని చర్చించారు

రిక్రియేషన్ క్లబ్బు టోర్నమెంట్సులో గెలుపొందిన వారలకు అధ్యక్షులు బహుమతులను పంచిపెట్టారు క్లబ్బు అధ్యక్షులు శ్రీ అయితా ఆనంద కృష్ణగారి వందన సమర్పణముతో సభ ముగింపబడెను

రాత్రి అభ్యుదయ నటుడు శ్రీ యన్ టి రామారావుగారి అధ్యక్షతన "చంద్రగుప్త" నాటక ప్రదర్శనము జరిగినది.

చౌడూరులో కొట్లాట: 26 మంది అరెస్టు

తుపాకులు ఉపయోగించినా ఎవరూ గాయపడని వైనం

ప్రొద్దుటూరు, నవంబరు 12: చౌడూరులో మొన్న జాయింటు కౌంసిలు పార్టీల మధ్య తుపాకుల కొట్లాటలు జరిగినట్లు తెలియ వచ్చింది వెంటనే స్థానిక తాలూకా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు రామరాజాగారు సిబ్బందితో ఆ గ్రామం వెళ్ళారు ఇరు పార్టీల వారిలో ఎవరికి గాయములు తగులలేదని తెలిసింది. నిన్న జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు గార్లుకూడ చౌడూరు వెళ్లారు. ఆయుధములు యేవీ పట్టుబడలేదనీ, యీ సందర్భములో 26 మందిని అరెస్టు చేశారనీ తెలిసింది

లారీక్రిందపడి బాలిక మరణం

కి ఏండ్ల బాలిక, మైదుకూరు రోడ్డులో పెట్రోలు తీసికొనివచ్చు లారీ క్రిందపడి మరణించినది లారీ డ్రైవరును అరెస్టుచేసి, లారీని పోలీసు స్టేషనులో ఉంచారు (స్వ వి)

దారిద్ర్యబాధ పడలేక స్త్రీ అఘాయిత్యం

పామర్రు, నవంబరు 10 కురుమద్దాలిలో 8 వ తేదీ రాత్రి 11 గంటలకు ఒక స్త్రీ తన ఇంటిలో చితి పేర్చుకొని దానిపై ఊకపోసి మొత్తగా ఉండునట్లు బట్టలు పరిచి కిరసనాయలు పోసి నిద్రపోవుచున్న తన కొమార్తెలను ఇద్దరిని చితిపై పరుండబెట్టి తాను పండుకొని నిప్పు అంటించుకొనెను. ఆమె భర్త గ్రామాంతరము వెళ్లెను

బాలికలు బాధ సోర్వలేక కేకలు వేయగా పొరుగు బాలురు తలుపులు పగులగొట్టి లోపలికివెళ్ల నుంటలార్పి వేసిరి.

7 సంవత్సరముల బాలిక అప్పుడే చనిపోయెను తొమ్మిది మాసాల గర్భముతో నున్న స్త్రీని 11 సంవత్సరముల వయస్సుగల బాలికను ఆసుపత్రిలో చేర్చిరి కాని తల్లి చనిపోయెను బాలిక ప్రమాద స్థితిలో నున్నది ఖుగుమనుటవలన చేదతేకుమను ధరింపజాలక ఆమె యిట్లు చేసినట్లు తెలియుచున్నది. (స్వ వి)

సగరిలో ఆహార ధాన్యాల ధరలు

సగరి, నవంబర్ 11 ఇచ్చట ఆహారధాన్యాల ధరలు పెరిగి పోతున్నవి. ఉప్పుడు బియ్యం 64 శేర్ల బస్తా రూ 56/- పచ్చిబియ్యం 60 శేర్ల బస్తా 64/ రాసులు 64 శేర్ల బస్తా 40/- పప్పులు 64 శేర్ల బస్తా 40/-లుఅమ్ముతున్నవి కొండగోలులకు లూర్వం కురిసిన వర్షాలకు బట్టి యీప్రాంతంలో కొంత వరకు పైరు పెట్టారు ప్రస్తుతం కొత్తగా వర్షాలులేక తీవ్రంగా ఎండలు కాయడంవల్ల పైర్లు ఎండి పోతున్నవి త్వరలో గనక వర్షాలు పడక పోతే రైతాంగం చాల దెబ్బతినగలదంటున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.
(స్థాపితము 1908)

అనుమతిపొందిన మూలధనం	...	రు 2 40 00,000
జారీచేసి వందచేసిన మూలధనం	...	రు 2.00 00.000
చెల్లింపబడిన మూలధనం	...	రు 1 00.00 000
రిజర్వు నిధులు	...	రు 1.28 00.000

హెడ్ ఆఫీసు: బరోడా
మద్రాసు ఆఫీసు 3, ఎల్లబాలుచెట్టి వీధి, మద్రాసు 1.
1 నుండి 12 నెలలవరకు చిన్నవాయిదా డిపాజిట్లు అంగీకరింపబడును
దరఖాస్తుమీద వడ్డీరేట్లు తెలుసుకొనవచ్చును
పేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు వారమున కొకసారి విత్‌డ్రాయత్సు - అయితే విత్‌డ్రాచేయు మొత్తమునకు పరిమితిలేదు
ముఖ్యమైన విదేశకేంద్రముల కన్నిటిమీద లెటర్సు ఆఫ్ క్రెడిట్ యివ్వబడును
విదేశ విఫ్లుల వ్యాపారము చేయబడును
అన్నివిధములైన దేశీయ-విదేశీయ బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును
కల్లూరి గోపాలరావు, మద్రాసు ఆఫీసు మేనేజరు
మాత్యు ఎస్. డి' సౌజ, జనరల్ మేనేజరు

బి. ఐ. ఎస్. ఎన్. కంపెనీ, లిమిటెడ్.
మద్రాసు - నాగపట్నం - పెనాంగ్ - సింగపూర్
ఎస్. ఎస్. "రజూలా"
మద్రాసు నుండి బయలుదేరు తేది 1952 నవంబరు 16
నాగపట్నం నుండి బయలుదేరుతేది 1952 నవంబరు 17
ప్రయాణము చేయుటకు ఉ 6 గంటల తరువాత సదుపాయములు లోరింగు చేయబడవు.
స్టీమరు యొక్క వివరము ఏర్పాట్లు:-
మద్రాసునుంచి: 16-11-52 వదులరేవి ప్రయాణీకులకు ఉ 10 0 గంటకు పెలాసు ప్రయాణీకుల వైద్యపరీక్షకు స్టీమరులో యొక్కులకు సు 12 గంటల ముందు కాపుండగను 1 గంట ధాటకుండను హోజరు కావలసినదిగా కోరబడుచున్నారు
నాగపట్టణమునుంచి: 17-11-52 తేదీ వదులరేవి తరగతికి ఉ. 6 గం పెలాసుకు 8 గిగం మద్రాసునుండి ప్రయాణంచేయు ప్రయాణీకులు 16 11-52 తేదీన వుండ్రాన్నవలెను 1 గంట తరువాత వచ్చినయెడల వైద్యపరీక్షకు అలవ్యమగుదుడు స్టీమరులో యొక్కులకు అనుమతింపబడకపోవచ్చును
పెనాంగు, సింగపూర్ పోర్టు హెడ్ రెగ్యులేషనుల ప్రకారము ప్రయాణీకు అంతకు పోర్టుకమ్మంకు వాక్సినేషను శర్టరాక ఇవాక్సినేషను చేయించుకొన్నట్లు ఇంటర్నేషనల్ శానిటరీ కన్వెన్షన్ పారంమీద గవర్నమెంటు లేదా మునిసిపల్ హెడ్ ఆఫీసరుచే ధృవపరచబడిన (కమ్మమైన వర్టిఫికెట్టు కలిగియుండవలెను
బిన్నీ & కో (మద్రాసు) లి॥ 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు 1
మధుర కంపెనీ లిమిటెడ్, పట్టు లైట్ బీచ్ రోడ్డు, నాగపట్నం.

భయంకరమగు మలేరియాను నిరోధించు కొనుడు-
నిశ్చయముగా నిరసాయనముగా పాకగా
దీని విషయమై పొరబాటు పడవద్దు మలేరియా అశ్రద్ధ చేయవలసిన సాధారణ జ్వరము కాదు ప్రతిరోజూ ప్రతి నిముషములో ప్రతి పదిహేను క్షణముల కొకసారి మృత్యువు తెచ్చి పెట్టుచున్న ప్రాణాంతక జ్వరము మలేరియా.
దీని వలన మృత్యువు తప్పినను, బలమును కృంగదీసి అపాయస్థితికి తేగలదు. వీర్యశూన్యతను కల్గించి జీవితమునే భయంకరమైన భారముగా మార్చి రోగ పీడితునిగా తయారుచేయును.
ఇప్పుడు నీవు మలేరియాను నిరోధించగలవు. నీ కొరకే నిన్ను నీవు 'పాలుడ్రిన్' మూలకముగా కాపాడుకొనుము ఒక అణా వెలకు దొరుకు ఒక 'పాలుడ్రిన్' మాత్రను, వారమునకొక రోజు సేవించిన, నీ కవచరమగు,

రేడియో

ఆదివారం నవంబర్ 16 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 కె వా 7-15 మద్రాసు బి బలె 7-30 మద్రాసు ఎ బలె 8 అం వా. మ॥ 1 మద్రాసు బలె 1-30 మద్రాసు ఎ బలె 1-40 హిం వా 1-50 కె వా పా॥ 4 బొమ్మరిల్లు 5-30 కెంబోలు జోగీశ్వరశాస్త్రి వీణ 5-50 సూకల సత్యనారాయణ, 6-15 గీతావళి శేషాద్రిశాస్త్రి, 6-30 7-15 గ్రా కా చక్రధార్, హరికథ పి సీతారామ భాగవతర్, 7 కె వా 7-30 ఎస్ పి వసంతకోకిలం, 7-45 లయచిత్రం, రా॥ 8 సత్యనారాయణ, 8-30 జోగీశ్వరశాస్త్రి వీణ, 9 అం వా 9-15 వాద్యసంగీతం, 9-30 గీతావళి, శేషాద్రిశాస్త్రి, 9-45 నేషనల్ ప్రోగ్రాం, ఢిల్లీనుంచిరిలే శాస్త్రీయ సంగీతం హీరాబాయి బరోడ్కర్.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-30 ఉదయ గానం, మ. 1 ఆర్, ఎస్ శ్రీనివాసన్ 1-30 గీతమంజరి, 1-50 గీతకోహారం 2-10 గానమంజరి 2-30 తిరుచ్చిబలె (పెండు - గీతకానుచ్చం) 3-0 బూదలూర్ కృష్ణమూర్తిశాస్త్రి గోటువాద్యం, తంజావూర్ ఆర్ నారాయణ స్వామిపిళ్లై మృదంగం పా॥ 4-30— 5-10 క్రికెట్ 3 వ టెస్ట్ ప్రత్యక్ష వ్యాఖ్యానం 5-30 తంజావూర్ ఆర్ బాలసుబ్రహ్మణ్యం 6-15 సి వి సంపూర్ణం 6-45 జి వి కృష్ణమూర్తి 7-30 గీతామంజరి 7-45 మద్రాసు బి బలె 9-15 మోసూర్ ఎం కృష్ణమూర్తి 9-45 పాశ్చాత్య సంగీతం.

మద్రాసు (బి)

ఉ॥ 7-0 కె వా. 7-15 అరియకుడి రామానుజయ్యంగార్ మ॥ 1-40 గానమంజరి 1-50 కె వా. 2-0 వేణువు 2-30 ఆటవిడుపు 3-0 మద్రాసు (ఎ) బలె పా గానమురళి 4-30 పాశ్చాత్య సంగీతం 5-30 మద్రాసు (ఎ) బలె 6-15 వీణ, పరోర్ - తేనుమలై శంకర శాస్త్రి, ఆలీ అక్బర్ ఖాన్ 6-30, 7-15 గ్రా కా 7-0 కె వా. 7-30 (ఎ) బలె 7-45 రాజం పుష్పవనం పా॥ 8-15 లాల్‌గుడి జి జయరామన్ వయొలిన్ 9-45 నేషనల్ ప్రోగ్రాం

హైదరాబాదు

ఉ॥ 7, కె వా 7-15 శాస్త్రీయ సంగీతం, 8-30 శ్యామర్ జహాన్ గీత్, ఖుజల్ 8-40 జ్ఞానిబృందం-భజన్, 8 50 మి. జగన్నాథరావ్ భ్యాలీ పూరి, 9-5 శ్యామర్ జహాన్-తుమ్రీ, 9-15 బాలవినోదం, 9 45 సంగీత భక్తుడు, మ॥ 12-30 సబ్ మేళ్, 1-30 గీత్ సుధా, 1 50 కె వా పా॥ 6 గీత్ 6-15 గ్రామసీమ, 7 కె వా. 7-15 జ్ఞానిబృందం భజన్, 7-30 జగన్నాథరావు భ్యాల్ పూరియా, రా॥ 8-15 శ్యామర్ జహాన్ గీత్ జల్, 8-30 కె వరలక్ష్మి, 9-15 భజన్, 9-30 పందూలాల్ ఘోష్ సరోద్, 9-45 నేషనల్ ప్రోగ్రాం.

వానకురవకపోతే జొన్నపంట పాడు

రాష్ట్ర ఆహారమంత్రి సుబ్రహ్మణ్యంగారి ప్రకటన

మదరాసు నవంబరు 18 దైవం అడ్డంపడి పదిలోజుల్లో వానలు రాకపోయినఎడల రాష్ట్రంలో సూటికి 70 మందికి ప్రధాన ఆహారమైన జొన్నపంట మాడిపోతుందని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా ప్రతినిధులతో అన్నారు

హైదరాబాద్ నుండి 15 వేల టన్నుల జొన్నలు త్వరలో రానున్నాయని కూడ వారన్నారు.

బియ్యం విషయమై పెద్ద చిక్కు ఏమీలేదనీ, పర్కారు జిల్లాల్లో ఈ ఏడాది పైర్లు బాగావున్నట్లు తెలుస్తున్నదనికూడ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

వరసగ వర్షాలులేక దుర్భిక్ష పరిస్థితుల ఫలితంగ జనములో కొనుగోలు శక్తి పడిపోయిందని ఆ విషయాన్ని ముందు గమనించవలసి వుంటుందనీ ఆహారధాన్యములను దిగుమతి చేసి కొనుక్కు నేవపతి లేనప్పుడు ఏమి ప్రయోజనం వుండదనికూడ మంత్రిగారు అన్నారు.

నైగీరియా సౌహార్ద్ర సంఘం

మదరాసు, నవంబరు 18: నైగీరియా సౌహార్ద్ర సంఘ సభ్యులు అవలోవో అకిక్ లోయగార్లు నిన్న దివ్యజ్ఞాన సమాజ కేంద్రమును చూచారు. మధ్యాహ్నం వారు వండలూరులో స్టాండర్డు మోటారు ఫాక్టరీ కూడా చూశారు సాయంత్రం మహాబలిపురం వెళ్లి తిరిగి వచ్చారు. ఈనాళ్ల ఉదయం బయల్దేరి బెంగ్లూరుకు వెళ్ళిపోయారు.

రాయపురంలో హత్య

మదరాసు,నవంబర్ 13 నిన్న పొయితం మునియన్ అనే 40 యేండ్లవానిని పేణు అను20 యేండ్లవాడుకొట్టాట సందర్భంలో కత్తితో పొడిచి గాయపరచాడు. మునియన్ అనే వానిని రాయపురం ఆసుపత్రిలో ప్రవేశపెట్టగా ఈ ఉదయం అతడు మరణించాడు. పోలీసులు పేణును అరెస్టుచేసి హత్యాభియోగం మోపియున్నారు

చేనేతకు చీరెల రిజర్వేషన్

వెంటనే అమలు జరగాలని రాష్ట్రకమిటీ తీర్మానం

మదరాసు, నవంబర్ 18: చేనేతకు రంగు చీరెలు, అంచుదోవతుల చేతను రిజర్వు చేయాలని ఇటీవల మదరాసు అసెంబ్లీ చేసిన తీర్మానమును వెంటనే అమలు జరుపవలసిందిగ చెన్నరాష్ట్ర చేనేత కమిటీ తీర్మానించింది

చెన్నరాష్ట్ర చేనేతకమిటీ ఇవ్వాళ ఉదయం కంట్రోలు వస్తువుల డైరెక్టరు కార్యాలయములో శ్రీ వి. వి సుబ్రహ్మణ్యం ఐ సి. ఎస్, అధ్యక్షతను సమావేశమై చేనేత వృత్తి రక్షణకు ఆహార్మికము కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారికి కృతజ్ఞత తెలిపారు

ప్రభుత్వ వాడకమునకు కావలసిన వస్త్రములను చేనేత పరిశ్రమనుండి ఖరీదు చేయవలసి దిగ కూడ కమిటి కోరింది

చేనేతవస్త్రములరవాణాకు ప్రాధాన్యము ఇవ్వవలసిందని రైల్వే అధికారులను కోరుతూ తీర్మానించింది

ఇటీవల ఇండియా ప్రభుత్వము వారు ఏర్పాటు చేసినచేనేత బోర్డులో మదరాసుకు తగిన ప్రాతినిధ్యము రాలేదని కమిటీ అభిప్రాయ పడి తగినప్రాతినిధ్యము ఇవ్వాలని ఇండియా ప్రభుత్వాన్ని కమిటీ కోరింది.

చేనేత సహాయ స్కీమును పొడిగించి 1958 వరకు ఈస్కీమును పొడిగించవలసిందిగ కోరుతూ మరొక తీర్మానం చేశారు.

సహాయ స్కీమునకు అదనంగ చేనేతవారికి బడ్డీలేకుండా సహకార సంస్థలలో శేరగోరు చేతివారికి రు 25 ల వరకు అప్పుయిచ్చే విధానమును ప్రభుత్వం అంగీకరించినట్లు కమిటీకి తెలియజేయబడింది ఈ సందర్భంలో చేతివారు సహకార సంస్థలలో చేరేటట్లు ప్రోత్సహించ వలసిందనీ, ఇందునిమిత్తం జిల్లాల అధికారులను పరిశీలించి తెలుపవలసిందని డిప్యూటీ సహకారసంస్థల రిజిస్ట్రార్లకు ఉత్తర్వు లివ్వ బడ్డాయ నిరీజిస్ట్రారు తెలిపజేశారు

సమావేశమునకు హాజరైన వారిలో శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ కాళిన బసవరాజుగార్లు ఉన్నారు

సైదాపేటలో ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టుల ప్రారంభం

మదరాసు, నవంబరు 18 న్యా॥ పి రాజగోపాలన్ గారు నిన్న సాయంత్రం సైదాపేటలో మూడవ, అరవ రాజధాని మేజిస్ట్రేటుల కోర్టులను తాలూకాఫీసు భవనంలో ప్రారంభించారు

ఇదివరకు ఎగ్మూరులో వుండిన ఈ కోర్టులు మైలాపూరు, అడయారు, రాయపేట, తేనాంపేట, సైదాపేట, త్యాగరాయనగరు, కోడంబాక్కం ప్రాంతాల కేసులను విచారిస్తుంది.

ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు శ్రీ యం ఏ వెంకటరమణనాయుడుగారు న్యా॥ రాజగోపాలన్ గారికి తదితరులకు స్వాగత మొసగుచూ, నగర పరిహద్దులు విస్తరించబడినందున కేసుల సంఖ్యకూడా పెరిగినవని, చెప్పారు ఈ కేసులను విచారణ చేయుటకు అరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుపదవిని ప్రభుత్వం 1947 లో మంజూరుచేసి ఆయన కోర్టు సైదాపేటలో నుండవలెనని సూచించియుండినది అపుడు కోర్టు పెట్టటానికి ఒక తగిన భవనం యుండలేదు. 1948 సం॥ లో నగరం ఉత్తరభాగమునకు జూర్జిటవును కోర్టులు మధ్యప్రాంతాన ఎగ్మూరు కోర్టు, దక్షిణప్రాంతానికి సైదాపేటలో కోర్టు జరపడం సౌకర్యముగా నుండునని ఒకసూచన చేయబడింది న్యాయ కార్యనిర్వహణ శాఖల విభజన చెంగల్పట్టుజిల్లాలో జరిగినమీదట సైదాపేట తాలూకాఫీసులో నుండిన అడిషనల్ 1 వ తరగతి మేజిస్ట్రేటు, సబ్ డివిజనలు మేజిస్ట్రేటు కోర్టులు వేరేస్థలాలకు మార్చబడ్డవి సైదాపేట తాలూకాఫీసులో నుండిన ఆ కోర్టులు మారిపోవడంవల్ల ఖాళీ అయిన స్థలం యిప్పుడు శివ, 6వ రాజధాని మేజిస్ట్రేటు కోర్టులు పెట్టవీలైనదని శ్రీ వెంకట్రమణ నాయుడుగారు చెప్పారు న్యా॥ రాజగోపాలన్ గారు యీ కోర్టుల ప్రారంభోత్సవం జరుపుతూ పరిపాలనా సౌకర్యం నిమిత్తమేగాక మేజిస్ట్రేటులు పోలీసులు కక్షిదార్ల సౌకర్యమును ఆలోచించి కూడా యీ కోర్టు యిక్కడికి మార్చబడ్డాయని అన్నారు. కేసులు తొందరగా పరిష్కారం మై న్యాయం కలగటానికి అందరు సహకరించాలని వారుకోరారు

న్యాయవాది సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ యం. సి. రాజగోపాలన్ గారు వందనము లర్పించారు తిరువల్లిక్కేణి జాతీయ బాలికా పాఠశాలల పిల్లల జనగణమన గీతం పాడుటతో కార్యక్రమం ముగిసింది.

బైసికిళ్లదొంగ అరెస్టు

మదరాసు నవంబరు 18: నటేశన్ అను 22 యేండ్లవానిని పలు బైసికిళ్ల దొంగిలించుటకై పోలీసులు పులియాంతోపులో నిన్న అరెస్టు చేసి 11 బైసికిళ్లను మార్బాడీలబద్ద తాళ్లు ఉంచిన వాటిని పట్టుకోగల్గినారు.

ప్రపంచ సంఘ సేవకుల మహాసభ

విదేశాలనుంచి 1500 మంది ప్రతినిధులు వచ్చే సూచన

మదరాసు, నవంబరు 18 ఈ సంవత్సరం డిసెంబరు 14 నుండి 19 తేదీ వరకు మదరాసులో జరుగనున్న 6 వ అంతర్జాతీయ సంఘసేవ మహాసభగురించి అసిస్టెంటు కార్యదర్శి జనరల్ శ్రీ బి ఛటర్జీ ఇవ్వాళ ఉదయం పరిశ్రమల మంత్రి డా॥ యం కృష్ణారావుగారి కార్యాలయములో జరిగిన పత్రికా ప్రతినిధులగోష్ఠిలో వివరింపజేశారు

పరిశ్రమల మంత్రి డాక్టర్ యం కృష్ణారావు హెచ్ పి హార్నింటన్ శ్రీమతి మేరీ మిస్ క్లబ్ వాలాహాడా గోష్ఠిలో పాల్గొన్నారు

ఆసియా మహాసభ దరిమిలా భారతదేశములో జరుగుతున్న పెద్ద మహాసభ ఇది యనీ భారతదేశమునుండే గాక 20 విదేశాలనుండి, 1500 మంది పాల్గొనగలరని శ్రీ ఛటర్జీ తెలియజేశారు

శ్రీ ఛటర్జీ ఇంకా యిల్లా అన్నారు ఆసియా దేశములో ప్రధానమైన యీ సభ జరుగుటకు ఇదే ప్రథమము పామాన్యజనము జీవన ప్రమాణమును పెంపొందించటంలో సంఘసేవ యెంతవరకు ఉపయోగిస్తుందో ఈ సమావేశంలో పరిశీలించెదరు ఆస్ట్రేలియా, బర్మా, సింహళం, ఈజిప్టు, ఇండోనేషియా, ఇజ్రాయిల్, జపాన్, మలయా, సిరియా, తైయిలాండ్, జర్మనీ, కెనడా, ఇంగ్లండ్, అమెరికాలాంటి 27 దేశాల నుండి 250 మంది ప్రతినిధులు రాబోతున్నారు. మొట్టమొదటిసారిగ భారతదేశములో జరుగుతున్న అంతర్జాతీయ మహాసభలో పాకిస్థాన్ మొదటసారిగ పాల్గొంటున్నది అనేక అంతర్జాతీయ సంస్థలు ఐక్యరాజ్యసమితి, ఐక్యరాజ్య వైజ్ఞానిక సాంస్కృతిక సమితి, ప్రపంచ ఆరోగ్యవ్యవస్థ, ఐక్యరాజ్యశిశు సహాయ నిధిలాంటి అనేక సంఘసేవలో నిమగ్నమై వున్న సంస్థలు మహాసభలో పాల్గొనగలవు భారత దేశములోని వివిధ రాష్ట్రములకు చెందిన 1000 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారు. భారతి రిపబ్లిక్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, మదరాసు గవర్నరు, ముఖ్యమంత్రి పాల్గొనవలసిన క్రింద మహాసభ జరుగుతోంది ఈ సందర్భంలో పాంఘీక, వైజ్ఞానిక కార్యక్రమ ప్రదర్శనం కూడ ఏర్పాటు చేయబడుతుంది ప్రతినిధులకు భారతదేశ కళలు, సంగీత నృత్యములను చూసి ఆనందించేందుకు ఏర్పాట్లు వివిధ కమిటీలు దురుగగ పనిచేస్తున్నాయి ఈ సమావేశమునకు వచ్చే జేశీయ, విదేశీయ ప్రతినిధులకు రవాణా రైల్వేలమంత్రివర్గము ప్రత్యేక సౌకర్యాలు ఇచ్చుటకు అంగీకరించారు.

ఈ మహాసభకు షుమారు 8 లక్షలు ఖర్చు అంచనా వేయబడిందనీ, మదరాసు ప్రభుత్వం రు 5 వేలు, మదరాసు గవర్నరు రు 1000 లు ముఖ్యమంత్రి రు 100 లు విరాళమివ్వ అంగీకరించారనికూడ శ్రీ ఛటర్జీ తెలియజేశారు.

ఎ. ఐ. సి. సి. కి మదరాసు ఆంధ్రజిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు

మదరాసు, నవంబరు 18 మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘంనుండి ఎ ఐ సి సి కి నామినేటు అయిన వారిలో శ్రీ సి వి రామారావుపంతా, డా॥ కె వి స్వామి, శ్రీ పి సుబ్బారెడ్డిగార్లు పోటీలేకుండా ఎన్నికైనారని జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటిస్తున్నాడు 8-వ సర్కిలులో యిద్దరు వ్యక్తులు శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీ జి రామచంద్రనాయుడుగార్లు నామినేషనులు తాఖలుచేసి యున్నందున వారిలో ఎవరైనా 18-వ తేదీ సా 5 గంటలలోగా ఉపసంహరించుకోకపోతే ఎన్నిక 16-వ తేదీ జరుగునని కూడా ఆయన తెలుపుతున్నాడు

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అష్యూరెన్సు కంపెనీ

పైకంపెనీకి సంబంధించిన ఆస్తులు ఆప్పుల లెక్కల నివేదికను 1947 జనవరి 1 వ తేదీనుండి 1951 డిశంబరు 31 వ తేదీవరకు అయిదు సంవత్సరాల కాలానికి కంపెనీ అక్చుయరీ అందజేసియున్నారు ఈ అయిదేళ్లలో భీమా చేయబడిన పాలసీల మొత్తం రు 22,98,34,468 దానివల్ల కంపెనీకి లభించే ప్రీమియముల మొత్తం రూ 5,77,86,388 మొత్తం జీవితభీమా నిధి రూ 10,45,49,475 పై అయిదేళ్లకు కంపెనీకి రూ 76,54,666 నికరలాభం వచ్చింది దీనినుండి పూర్తి జీవితకాలం భీమాలకు వెయ్యికి రూ 10 ఎండోమెంటు పాలసీలకు రూ 8 ప్రకారం పాలసీదార్లకు బోనసు పంచటానికి అనుమతింపబడింది

మదరాసు, నవంబరు 18: అఖిల ఆంధ్ర యువజనసంఘం (కృష్ణంపేట) అధ్యక్షులైయుండిన శ్రీ కె సంజీవ కామత్ గారి మరణమునకు విచారము తెలుపుటకు రేపు 14-వ తేదీ సా॥ 6-30 గం కృష్ణంపేటయందలి కస్తూరిబాయి గాంధి పకనాలయంలో బహిరంగ సభ జరుగుతుంది. శ్రీ యస్ సూర్యప్రకాశంగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు బి మణవాలచౌదరి, సి పంతానమూర్తి నాయుడు, సి చంద్రమూర్తి, ఎం రామయ్యా, చిన్నయ్య మొదలగువారు ఉపన్యసిస్తారు.

క్రీడారంగం

హార్డిల్స్ పందెంలో కొత్త రికార్డు

రూర్కీ, నవంబర్ 13 బెంగాల్ ఇంజనీర్స్ గ్రూప్ (భారత సైన్యం) ఈనెల 5, 6, 7 తేదీలలో ఇక్కడ జరిగిన వార్షిక వ్యాయామ క్రీడల పోటీలో 110 మీటర్ల హార్డిల్స్ పందానికి అజ్మేర్ సింగ్ కొత్త భారత రికార్డును స్థాపించాడు 15 సెకండ్లలో ఇతడీదూరాన్ని పరుగెత్తాడు.

డ్యురాండ్ కప్ ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, నవంబర్ 13 కలకత్తా ప్రఖ్యాతక్లబ్ రాజస్థాన్ నేడిక్కడ డ్యురాండ్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు మొదటి రౌండులో అలహాబాద్ స్పోర్టింగ్ క్లబ్ చేతిలో ఓడిపోయింది (8-1) రెండవ రౌండు పోటీలలో భారత నౌకాదళం జట్టు ఈస్టిండియన్ రైల్వేజట్టు డ్రా చేసినవి (1-1).

నేషనల్ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు

న్యూఢిల్లీ, నవంబరు 18 ఇక్కడ జరిగిన నేషనల్ షూటింగ్ చాంపియన్ షిప్ అంతర్ గాష్ట్ర టీం చాంపియన్ పోటీలలో బెంగుళూరు ఇ ఎం. ఇ సెంటరకు మొదటిస్థానం వచ్చింది రివాల్వరుషూటింగులో 253 పాయింట్లు పిస్టల్ షూటింగులో 216 పాయింట్లు ఈటీముకు వచ్చి నవి రెండవ స్థానం భారత సైన్యం జట్టుకు వచ్చింది.

స్త్రీలలో పిస్టల్ షూటింగ్ చాంపియన్ స్థానం శ్రీమతి పంబితా చటర్జీ (పశ్చిమ బెంగాల్) వచ్చింది ఈమెకు 87 పాయింట్లు, రెండవస్థానం సంపాదించిన మాయా దేవిభట్టా (ఢిల్లీ) కు 45 పాయింట్లు వచ్చినవి ఎస్ పి సి. కాడెట్లలో బెంగాల్ ప్రతినిధి సార్జెంట్ కడెట్ దత్తాకు, 808 రైఫుల్ షూటింగులో ప్రథమస్థానం వచ్చింది భారీరైఫుల్ చాంపియన్ షిప్ ఎల్. ఎ. కుకాజే (బొంబాయి)కి వచ్చింది

ఈత ప్రావీణ్యం

బొంబాయి, నవంబరు 12 అలహాబాద్ ఈత ప్రవీణుడు ఆర్ చటర్జీ నేడిక్కడ కాళ్లు చేతులు కట్టించుకుని 8 మైళ్లపాటు బొంబాయిసముద్రంలో ఈదాడు ట్రాంపే జెట్టీ నుంచి ప్రిన్సెస్ డాక్ వరకూ ఈయన ఈ విధంగా ఈదాడు. 5½ గంటలలో ఈయన ఈ దూరాన్ని ఈదగా, ఆ అలహాబాద్ ఈతకేంద్ర సభ్యులిద్దరు బారతతో (ఫ్రీస్టయిల్)తో ఆయన వెంట వెళ్లారు

ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీల టూర్నమెంటు

కాకినాడ, నవంబరు 12: నేడిక్కడ జరిగిన ఆంధ్రా యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ టూర్నమెంట్స్ వాలీబాల్ ఫైనల్సులో గుంటూరు హిందూ కాలేజి రాజమండ్రి ఆర్ట్స్ కాలేజిని ఓడించింది. ఆడిన మూడు ఆటల్లోనూ రాజమండ్రి కాలేజి ఓడిపోయింది ఫుట్‌బాల్ ఫైనల్సులో కాకినాడ పి ఆర్. కాలేజి భీమవరం కాలేజితో డ్రా చేసింది

అంతర్జాతీయ కుస్తీ పోటీలు

మద్రాసు, నవంబరు 12: ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న భారత్ చాంపియన్‌షిప్ అంతర్జాతీయ కుస్తీ (అమెరికన్ ఫ్రీస్టయిల్) పోటీలలో ఈ వేళ రవ్వన్ భిల్లూకం జర్గియ్ అర్లాఫ్ పాలస్తీనాచాంపియన్ జెజీగోల్డ్‌స్టర్‌ఘున్‌నితవ భిల్లూకపుకాగిట్లో బిగించితిరుగులేకుండ ఓడించాడు అర్లాఫ్ ఇంతవరకూ నాలుగు పోటీలలో పాల్గొన్నాడు. వాటన్నిటిలోనూ ఇదేపట్టుతో అతడు గెలిచాడు

అర్లాఫ్ ఇప్పటికి ఆస్ట్రేలియా 'పులి' కేషోర్లెక్, పోలెండ్ జెట్టీ జిబిస్కో ఆస్ట్రేయాసియా చాంపియన్ బారన్ ఫాన్ హెజీ (ఆస్ట్రియా), జెజీగోల్డ్ స్టయిన్‌లను ఓడించాడు ప్రతిసారీ కూడా ఓడిపోయిన జెట్టీ తరువాత రాండుకుకూడా జోలుకోలేక పోయినాడు ఈవేళ జరిగిన రెండవపోటీలో భారత జెట్టీ బారాసింగ్ పోలెండ్ జెట్టీ జిబిస్కోను ఓడించాడు జిబిస్కో మొదటి రౌండులో బారాసింగును ఓడించగా బారాసింగ్ వాలుగు, అయిదు రౌండ్లలో జిబిస్కోను చిత్తుచేసి గెలుపు పొందించాడు. వీళ్లపోటీ చాలా సరసంగా, అక్రమం లేకుండా జరిగింది

గోల్డుస్టయిన్ అర్లాఫ్‌కు అన్ని విధాలా దీటనిపించాడు బాదాపుగా 6 వ రౌండు చివరవరకూ (అంటే పోటీ చివరవరకూ) ఉభయులూ ఎవ్వరు చితుకాలేదు అర్లాఫ్ ఎన్నోసార్లు గోల్డ్‌స్టయిన్‌ని చేతులో కిలికించుటం దామని ప్రయత్నించాడు కాని అతడు దొరకలేదు అనేకసార్లు అర్లాఫ్ కింద పడిపోయి, అనేకసార్లు గుద్దటం, జుట్టు పీకటం మొదలైన ఫౌల్సు చేశాడు అంతేకాదు అనేకసార్లు ప్రత్యర్థిని కొరికి రెండు సార్లు హెచ్చరించబడ్డాడు కాని చివరికి అర్లాఫ్ పట్టినపట్టుమాత్రం సక్రమంగానే ఉండి అతడిబలాన్ని నిరూపించింది.

భారతి జెట్టీ బారాసింగ్ కింగ్ కాంగును మరొకసారి పవాలు చేశాడు కిందటి పోటీలో తగిలిన గాయం కొంచం మానినతరవాత పోటీచేస్తానని అతడు జవాబిచ్చాడు.

అనంతపురం జిల్లా హైస్కూళ్ల ఆటలపోటీలు

హిందూపురం, నవంబరు 12 నిన్న టిదినం ప్రారంభిమైన ఆటలపోటీలలో అనంతపురం జిల్లాలోని ఉన్నత పాఠశాలలు కొన్ని పాల్గొన్నవి

హాకీ సీనియర్ కళ్యాణదుర్గం తాడిపత్రి హైస్కూలును గెలిచింది కళ్యాణదుర్గం 2 గోళ్లు తాడిపత్రి 1 గోలు

ఫుట్‌బాల్ సీనియర్స్ - యాడికి-తాడిపత్రి గోల్సు 0-8 తాడిపత్రి గెలిచినది

ఫుట్‌బాల్ జూనియర్స్-హిందూపురం-రాజేంద్రహైస్కూలు (అనంతపురం) హిందూపురంజట్టు రెండుగోళ్లతో గెలిచినది. రాజేంద్ర-0 కొత్తచెరువు హైస్కూలు - కొండకమర్ల కొత్తచెరువు గెలిచినది (స్కూల్)

బ్యాడ్మింటన్ - కొండకమర్ల హైస్కూలు వార్పలహైస్కూలును ఓడించింది (29-26, 22-29, 29-16

లేపాక్షి- మడకశిర (17-29, 14-29) మడకశిరా గెల్చినది హిందూపురం-ఉరవకొండ (28-29, 21-29) ఉరవకొండ గెలిచినది నేమదుల-గోరంట్ల (29-24, 12-29, 16-29) గోరంట్ల గెలిచినది గుంతకల్-బుక్కరాయసముద్రం (29-9, 29-19) గుంతకల్ గెలిచినది కళ్యాణదుర్గం-అనంతపురం (29-11, 29-13) కళ్యాణదుర్గం గెలిచినది

వాలీబాల్ —రాజేంద్ర హైస్కూలు (అనంతపురం) నేమన హైస్కూలు (కదిరి) (15-9, 6-15, 15-4 రాజేంద్రం గెలిచినది.

గుత్తి-లేపాక్షి —(15-4, 15-6) గుత్తి గెలిచినది

కొండకమర్ల-ధర్మవరం.—(2-15, 0-15) ధర్మవరం గెలిచినది.

చెరుగుడు-తాడిపత్రి-కటారుపల్లి (18 6) తాడిపత్రి గెలిచినది.

భో భో —జూనియర్సు

పాయిబాబా హైస్కూలు(అనంతపురం)-తలుపుల (7-0) పాయి బాబా గెలిచినది

క్రికెట్.—హిందూపురం-మడకశిరా -పరుగులు 50-12 హిందూపురం గెలిచినది.

12-11-52 నాటి ఆటలపోటీ ఫలితము

వాలీబాల్ —తాడిపత్రి-హిందూపురం (8-15, 14-15) హిందూపురం గెలిచినది

బుక్కపట్నం-మడకశిరా:— (10-15, 10-15) మడకశిరా గెలిచినది

బ్యాడ్మింటన్ —అగళి-గోరంట్ల (8-29, 6-29) గోరంట్ల గెలిచినది

పామిడి-కదిరి (29-24, 29-14) పామిడి గెలిచినది స్వ వి.

పొడి మరియు నస దగ్గులకు

Alembic

గ్లికోడిన్-టెర్ప్-వసాకా

ఆలంబిక్‌వారి నమ్మకమైన దగ్గువారికి ఔషధము

EVEREST GTV 3 Tu B.

పిల్లల సబ్బు

SWASTIK KANTI TOILET SOAP

KANTI

పెద్ద బిళ్ళ

కాబట్టే ఇది మీకూ మీ ఇంటిల్లి పాదికీ మంచిది

కాంతి ఆసియా అంతటా ఒకే ఒకటై, అత్యంతశుద్ధమైన అఖండంగా ఉత్పత్తి చెయ్యగల యంత్రాగారంలో తయారు చెయ్యబడింది గనుకనే పేలైనది

ఉత్పత్తిలో పాదించిన పొదుపరితనాన్ని మీ దబ్బుకు హెచ్చు సబ్బు రూపేణా మీకు అందజేయబడుతున్నది గనుకనే కాంతి బిళ్ళ యితర రకముల సబ్బుకంటె పెద్దది.

కాంతిసబ్బు హారమైన పరిమళం కూడా కలది. మీ శరీరాన్ని సుకుమారంగా, ఆహ్లాదకరంగా ఉంచుతుంది.

స్వస్తిక్ వారి

కాంతి

టాయిలెట్ సబ్బు

ఆరోగ్యవంతమైన చర్మానికి, యవ్వనపు కళ, కాంతులకు

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, వాడాలా, బొంబాయి.

ఇప్పుడు! ద్విగుణీకృత వేగముతో జలుబులను ఉపశమింప జేయుడు!

ఇప్పుడు రుద్దుచున్న ఆహ్లాదకరమగు యీ మందును వాడుడు!

విక్స్ వేపోరబ్‌తో నాజూకుగా పడిశెగారమును త్వరితముగాను శీఘ్రముగాను మీరు నివారింపవచ్చును ఆహ్లాదకరముగానుండి శక్తివంతముగా పనిచేయు యీ అయింట్‌మెంటు (మంత క్రొవ్వు వేళ్ళుండలేదు) జగద్ప్రఖ్యాతి గాంచినది ఎందువలననగా ఇది జలుబులను వెంటనే ద్విగుణీకృతముగా పనిచేసి త్వరితముగా నివారించును పిల్లలకు మీకూగూడా ఇష్టమయినది పరక సమయమందు విక్స్ వేపోరబ్‌ను గుండె, గొంతు వీపు యీ మూడు భాగములలో మీరు రుద్దితే చాలును.

1. ఉపశాంతినిచ్చు పొడవగుణముగల వాయువులు — మీరు దీనిని రుద్దిన వెంటనే వేపోరబ్‌నుండి వెడలు తర్జని పదమునుచేయు వాయువులను రాత్రి సమయములో విక్స్ పూర్తిగా శ్వాసతో పీల్చుచుండును

2. శక్తివంతముగా గుణమగు విక్సును — వేపోరబ్‌ను రుద్దినప్పుడే శక్తివంతమగు దాని గుణమగు దర్శనము శ్వాసల శ్వాసించి పేడిశాపునరి గుండెను కాపాడుచు, శ్వాసను తారాళముగా ఆడునట్లు చేసి బాధ తొలగించును.

నిద్రించునప్పుడు ఇది పని చేయుచునే యుండును — విక్స్ సులభముగా నిద్రించునప్పుడు జలుబును నివారించుటకు విక్స్ వేపోరబ్ ద్విగుణీకృతముగా పని చేయుచునే యుండును తెల్లవారు సరికి జలుబు ఎక్కువ భాగము పటాపంచలగును.

జలుబుమూలు యీ చికిత్స పేటనన్నింటిని స్వస్థపరచును: ముక్కుకు బిగియుట, గొంతు నొప్పి, గుండెబాధ, జలుబులు

మీ కుటుంబమంతటికీ పడిశెగారముల ఉపశాంతికి సహాయకారి!

కొంచెము రుద్దుడు...

విక్స్ వేపోరబ్

విక్స్ వేపోరబ్ ఇది క్రేడ్ మార్కు గుర్తు

VICKS VAPORUB

317

తీరికసమయంలో పొందిన శిక్షణ మీ జీవితాభివృద్ధికి సహాయం కాగలదు



పొరటీవికంలో మీ వృత్తి ఏదయినా, మీ అభిలాషలకు పూర్తి అవకాశాలు టెరిటోరియల్ ఆర్మీలో చేరడంవల్ల లభించగలవు ఈ విధమగల శిక్షణ మీ తీరికసమయంలో లభిస్తుంది మీరు ఎన్నుకున్న వృత్తిలో అభివృద్ధి పొందగల అవకాశంతోపాటు దేశరక్షణకు అతిముఖ్యమైన శిక్షణ పొందగల్గుతున్నామన్న సంతుష్టి లభిస్తుంది

దీనిలో 16 - 35 ఏళ్ల మధ్యవయస్సుగల భారతీయులందరూ చేరవచ్చు మీరు నగరంలోగాని, పట్టణాలలోగాని పనిచేస్తున్నట్లయితే, టెరిటోరియల్ ఆర్మీ నగరపు యూనిట్లలో చేరండి. గ్రామసీమలలో ఉన్నవారయితే, మండలాల యూనిట్లలో చేరండి కొన్నిరోజులు సాయంత్రాలు, శని ఆదివారాలు, సెలవు రోజులు, సంవత్సరానికి ఒకసారి జరిగే కేంపు వీటిలో మీ మామూలు పనులకు ఆటంకం లేకుండా శిక్షణ పొందవచ్చు శిక్షణ పొందే కాలంలో సైనికులకు లభించే జీతభత్యాలు మీకుకూడా లభిస్తాయి.

ఖరతులకు నిబంధనలకు మీ సమీపంలో ఉన్న రిక్రూటింగు కార్యాలయానికిగాని, టెరిటోరియల్ ఆర్మీ యూనిట్‌కుగాని వ్రాయండి.

టెరిటోరియల్ ఆర్మీలో చేరండి

AC 432 TG

పన్నెండు సీసాలు కలిగిన క్రొత్త ప్యాకింగులో

జామా ఆయిల్

ప్రవేశపెట్టబడుతున్నది.

కంటెయినర్ బాక్సు

"జామా ఆయిల్" అనే పేరు పీసా మీద ఉబ్బుగా ఎంబోసు చేయబడివుండటం చూచుకొని, అసలైన సరకును మీరు కొనేటట్లు రూఢిపరచుకోండి పడికం,

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ఆఫీసు మద్రాసు

లోకల్ ఆఫీసులు

ఎస్ప్లనేడ్, సౌకార్ పేట ఎగ్మూర్, ట్రిప్లికేన్, మౌంట్‌రోడ్డు, రాయపేట మైలాపూరు, త్యాగరాయ నగర్, పురసైవాకం, పెరియమెట్ట, రాయపురం, తాంబరం (Sub-urban) మద్రాసు రాష్ట్రములోని అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయి లోను, బ్రాంచిలు, సబ్ ఆఫీసులుగలవు

మూలధనము		
చందాచేసినది	రు	72,00,000
చెల్లించినది	రు	55,40,000
రిజర్వు ఫండు	రు	62,00,000

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును

ఎన్ గోపాలయ్యర్,
కార్యదర్శి

(బహిష్కృ) ఏ హెచ్‌పువలన ఆగి పోయినను నిరపాయమైన ఋతు స్రవ రిని (గవర్నమెంటు రిజిస్టరు) పేర్కొనినచో ఒక్కరోజులో తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును రు 7-0-0 నంతా నిరోధమునకు వర్తతి తాత్కాలికము రూ 4| ఎల్లకాలము రూ 7 8-0 వి పి అదనాలు 14

(ఒరుబీజము) పిల్లకాయ వావు బూరకాలు ఒరుబీజము వాతరోగము వి హెచ్ ఆయిల్‌తో వెంటనే నివారింపబడును మొదటగల నొప్పి వాపు శీఘ్రమే పోవును రు 4 లోపికి మందు రూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 25

స్టాకిస్టులు - మెస్సర్సు మిల్లర్ అండ్ మిల్లర్ 157 బ్రాడ్వే మద్రాసు ఏజంట్లు అప్పాఅండ్ కంపెనీ, మద్రాసు

ప్రకటన

ఆన్ జంక్ బీడి

K.S.P. JADI BEEDI

REGISTERED NO 115353
UNDER TM ACT 1940

పై ట్రేడ్‌మార్కు చట్టప్రకారము వేలూరు, K S పెరియస్వామి మొదలియార్ కు చెందియున్నది దీనిని ఎవరు గాని దురుపయోగ పరచిన యెడల చట్టప్రకారము చర్యకు బాధ్యులు కాగలరు

వి ఆర్ వెంకటేశన్,
ట్రేడ్ మార్కున్ ఎటర్నీ
వేలూరు, యస్ ఎ

"ప్రజాపార్టీ నుండి రాజీనామా యివ్వలేదు"

బర్తైన రామకృష్ణారెడ్డి గారి ప్రకటన

నెల్లూరు, నవంబరు 12 ప్రజాపార్టి నుండి తాము రాజీనామా యిచ్చినట్లు పత్రికలలో వెలువడిన వార్త రిగాదని, తాము నాటివ్యక్తు, శాసనసభలోగాని యు డి ఎఫ్‌లోగాని ప్రజాపార్టి సభ్యునిగానే వ్యవహరిస్తున్నానని తెలుపుచూ బర్తైన రామకృష్ణారెడ్డి ఎం ఎల్ ఎ గారు ఒక ప్రకటన చేశారు

ప్రజాసోషలిస్టు పార్టీ కిలయికవల్ల యు డి ఎఫ్ కు బలం చేకూరుటకు బదులు యు డి ఎఫ్ ఐక్యతకు భంగం వాటిల్లు సూచనలు కన్పిస్తున్నవి సోషలిస్టులు యు డి ఎఫ్ ప్రజాళకను అనుసరించుటకు బదులు నిరసిస్తున్నారు ప్రస్తుత పరిస్థితుల్లో యు డి ఎఫ్‌ను భంగపరచుకొనలా ప్రజా శ్రేయస్సుకు హానికరమని భావిస్తున్నాను సోషలిస్టు పార్టీల విలీనీకరణంవల్ల ప్రజాపార్టి సభ్యునిగాని శాసనాసభలోగాని యితరత్రాగాని వ్యవహరించుటకు వీలుండని అనుకుంటున్నాను అలాంటివీలున్నచో నేను ప్రజాపార్టినుండి తొలగి స్వతంత్రుని వ్యవహరింపవలసిన అవసరంలేదు అని వీరు తిమ్మప్రకటనలో వివరించారు

కాంగ్రెసు మహాసభకు పశ్చిమకృష్ణా ప్రతినిధులు

విజయవాడ, నవంబరు 13 పశ్చిమ కృష్ణాజిల్లా నుండి కాంగ్రెసు మహాసభా ప్రతినిధులుగా యీ దిగువ ముగురు పోటీ లేకుండా ఎన్నికయినారు

శ్రీ కేపాల బుచ్చిరామశ్రేష్ఠిగారు (నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గం) శ్రీదర్శాలపాటి వెంకటప్పయ్యగారు (కంచికచర్ల, పెనుగంచిప్రోలు నియోజకవర్గం) శ్రీ చింతపల్లి రంగారావుగారు (నూజివీడు నియోజకవర్గం)

మొత్తం పదిస్థానాలకు గాను ఇప్పటికి తొమ్మిదిమంది పోటీ లేకుండా ఎన్నికయినారు మిగిలిన గన్నవరం నియోజకవర్గంలో శ్రీయుతులు నూకల వీరరాఘవయ్య, నూకల రామస్వామి గారలు పోటీచేస్తున్నారు పోలింగు నవంబరు 17 వ తేదీన జరుగుతుందని రిటర్నింగు ఆఫీసరు శ్రీ ముప్పవరపు లక్ష్మీపతిగారు ప్రకటించారు (స్వ వి)

ప్రొద్దుటూరు గండికోట సిద్ధేశ్వరం ప్రాజెక్టు మహాసభ 30 వ జరుగుతుంది పార్లమెంటు సభ్యులు వై ఈశ్వరరెడ్డి గారు అధ్యక్షతన వహిస్తారు

ఆంధ్రరాష్ట్ర రజక లెబరు యూనియన్ కార్యవర్గసమావేశం 22 వ విజయవాడలో జరుగుతుంది

ఆంధ్రరాష్ట్ర గీతపనివారల సంఘ కార్యవర్గ, సర్వసభ్య సమావేశాలు 15 వ కాకినాడ రామారావు పేటలో జరుగుతాయి



తెనాలి పురపాలక సంఘానికి తిరిగి చైర్మన్‌గా ఎన్నికైన న్నప సేని వెంకటరావు.

ఒంగోలు పురపాలక సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన తాతా లక్ష్మీనరసింహం, అనే చినకన్నయ్యగారు.

విజయవాడను సి పాలిటీకి తిరిగి చైర్మన్‌గా ఎన్నికైన చలపతిరావుగారు.



గూడూరు పురపాలక సంఘానికి చైర్మన్‌గా ఎన్నికైన పి. సిద్ధయ్యనాయుడుగారు.

ఆదోని పురపాలక సంఘాధ్యక్షుడుగా ఎన్నికైన రాయచోటి సుబ్బయ్య శ్రేష్ఠిగారు. వీరి పదవి వహించడం ఇది 8-వ పారి.



చిత్తూరు పురపాలక సంఘ అధ్యక్ష పదవికి ఎన్నికైన శ్రీమతి ఆర్. రత్నాబాయి (ఎం. ఎ.).

బందరు పురపాలక సంఘాధ్యక్షుడుగా ఎన్నికైన కోళ్ళపర్తి నరసింహారావుగారు. వీరు ఇంతకు క్రితం వైస్ చైర్మన్‌గా వున్నారు.

హైకోర్టు ఆపుదల ఉత్తరువు పై చీరాల చైర్మన్ ఎన్నిక వాయిదా

తమ 'అదృశ్య' గాధ గురించి తనకేమీ తెలియదని సభ్యుని వివరణ

(స్వకీయ విలేఖరి)

చీరాల, నవంబరు 13: ఇవ్వాళ జరగవలసిన ఈ పురపాలక సంఘ అధ్యక్ష ఎన్నిక, హైకోర్టు ఆపుదల ఉత్తరువుపల్ల వారం రోజులకు వాయిదా పడింది. ఎన్నిక నిమిత్తం ఎక్సఫీషియో చైర్మన్ నేడు ఏర్పాటు చేసిన పు. పా. సంఘ సమావేశంలో, హైకోర్టు ఉత్తరువుకు కారణమని చెప్పబడిన తమ 'అదృశ్య' గాధను గురించి తమ కేమీ తెలియదని సలగలశామ్యుల్ గారు తెలిపారు

నేటి సమావేశానికి ముప్పై నాలుగు సభ్యులూ హాజరైనారు ఎక్సఫిషియో చైర్మన్ ఒంగోలు సబ్‌కలెక్టర్ కె వి రామమూర్తి అధ్యక్షత వహించారు అంతా పదవీస్వీకార ప్రమాణాలు చేశాక అధ్యక్షులు చైర్మన్ ఎన్నిక ఆపు చేయవలసిందిగా హైకోర్టునుంచి టెలిగ్రాం వచ్చిందని చెప్పారు అయితే ఇంతవరకూ అధికారపూర్వకమైన ఉత్తర్వులేదనీ, అయినా మద్రాసు పత్రికలన్నీ హైకోర్టు ఇంటెరిం ఇంజంక్షన్ ఇచ్చినట్లు ప్రచురించాయి కనక టెలిగ్రాం సరియైనదేనని తెలిసి, ఆ ప్రకారం చేస్తామనీ కూడా అన్నారు సభ్యులభిప్రాయం కూడా తెలుసుకలసిందని కోరారు ఎస్ బెంజమన్ గారు పత్రికావార్తలపైన మే ఆధారపడడానికి వీలు లేదనీ, అధికారపూర్వకఉత్తరువు లేనుకనుక ఎన్నిక జరపవచ్చునని అన్నారు తగవర్తి బసవయ్యగారు టెలిగ్రాం పై 'స్టే' అని వున్నదా అంగా అధ్యక్షులు లేదన్నారు దానిమీదట ఆ సభ్యుడు ఆ టెలిగ్రాం సరియైనది కాకపోవచ్చునని, కనుక ఎన్నిక జరపవచ్చునని సూచించారు వుపేంద్ర గుప్తగారు టెలిగ్రాం ఎన్నిగంటలకు వచ్చిందనీ, టెలిగ్రామును ధృవపరుస్తూ ఉత్తరం వచ్చిందా అని అడగగా, అధ్యక్షులు టెలిగ్రాం నిన్న సాయంత్రం 5-15కు వచ్చిందని, ఇవ్వాళటి టపాలో ధృవపరచే ఉత్తరువు రాలేదనీ తెలిపారు దానిమీదట గుప్తగారు కిలకత్తా మెయిలు మద్రాసులో రాత్రి 8 గంటలకు వస్తుందనీ, ధృవపరిచే ఉత్తరువును పంపేందుకు హైకోర్టుకు చాలా వ్యవధివున్నదని అది రాలేదు కనుక టెలిగ్రాంను గురించి ఆలోచించడం అనవసరమనీ అన్నారు రావుల హరిప్రసాదరావుగారు ఎన్నిక జరిపేటట్లయితే హైకోర్టు ఉత్తరువును ఉల్లంఘించినట్లేనని కొన్సిలర్లందరూ కోర్టు ధిక్కారదోషం చేసినవారు అవుతారనీ, చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడం మంచిదనీ అన్నారు తాపీ కోర్టు ధిక్కారం చేసినటవుతుందనీ కొన్సిలర్లు కాదనీ అధ్యక్షుడన్నారు అక్కల కోటయ్యగారు, మద్రాసు పత్రికలన్నీ ఇంజంక్షన్ ఉత్తరువు ఇవ్వబడినట్లు ప్రకటించినవనీ, ఏమీ విశ్వసనట్లు వాటిని త్రోసిపుచ్చరాదనీ, వాటిని అనుసరించడానికి లేకపోవడం లేదని అన్నారు ధృవపరిచే ఉత్తరువు రేపు రావచ్చునని, కనుక ఎన్నిక వాయిదా వేయడం మంచిదనీ అన్నారు రావుల హరిప్రసాదరావుగారు ఎన్నిక జరిపేటట్లయితే హైకోర్టు ఉత్తరువును ఉల్లంఘించినట్లేనని కొన్సిలర్లందరూ కోర్టు ధిక్కారదోషం చేసినవారు అవుతారనీ, చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడం మంచిదనీ అన్నారు తాపీ కోర్టు ధిక్కారం చేసినటవుతుందనీ కొన్సిలర్లు కాదనీ అధ్యక్షుడన్నారు అక్కల కోటయ్యగారు, మద్రాసు పత్రికలన్నీ ఇంజంక్షన్ ఉత్తరువు ఇవ్వబడినట్లు ప్రకటించినవనీ, ఏమీ విశ్వసనట్లు వాటిని త్రోసిపుచ్చరాదనీ, వాటిని అనుసరించడానికి వీలు లేదనీ, అధికారపూర్వక ఉత్తరువు లేనుకనుక ఎన్నిక జరపవచ్చునని అన్నారు తగవర్తి బసవయ్యగారు టెలిగ్రాం పై 'స్టే' అని వున్నదా అంగా అధ్యక్షులు లేదన్నారు దానిమీదట ఆ సభ్యుడు ఆ టెలిగ్రాం సరియైనది కాకపోవచ్చునని, కనుక ఎన్నిక జరపవచ్చునని సూచించారు వుపేంద్ర గుప్తగారు టెలిగ్రాం ఎన్నిగంటలకు వచ్చిందనీ, టెలిగ్రామును ధృవపరుస్తూ ఉత్తరం వచ్చిందా అని అడగగా, అధ్యక్షులు టెలిగ్రాం నిన్న సాయంత్రం 5-15కు వచ్చిందని, ఇవ్వాళటి టపాలో ధృవపరచే ఉత్తరువు రాలేదనీ తెలిపారు దానిమీదట గుప్తగారు కిలకత్తా మెయిలు మద్రాసులో రాత్రి 8 గంటలకు వస్తుందనీ, ధృవపరిచే ఉత్తరువును పంపేందుకు హైకోర్టుకు చాలా వ్యవధివున్నదని అది రాలేదు కనుక టెలిగ్రాంను గురించి ఆలోచించడం అనవసరమ